

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

క్రీడలతోనే మానసిక ఉల్లాసమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్‌లో గల రెడ్డిపురంలోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన ఉద్యోగులు, సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడేతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా క్రీడా పాలసీని రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారన్నారు. బల్దియా తరపున వివిధ క్రీడాంశాల్లో ఈనెల 18 నుంచి 24 వరకు పోటీలు నిర్వ హించడం జరుగుతున్నదని, క్రికెట్, చేస్, బ్యాడ్మిం టన్‌తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహి స్తున్నామని, కార్పొరేటర్‌లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు కూడా ఇట్టి పోటీల్లో పాల్గొంటా రని, మహిళా కార్పొరేటర్‌లకు ఇండోర్ గేమ్స్, పురుష కార్పొరేటర్‌లకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తునామన్నారు. క్రీడల ద్వారా ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. అనంతరం మేయర్ కమిషనర్‌లు బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్, మలేరియా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, పీఆర్ఓ ఆయూబ్ అలీ, డీఎఫ్‌వో శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20 నుంచి ఇంటర్ ప్రీఫైనల్ పరీక్షలు



నవతెలంగాణ-వరంగల్

ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తూ ఈనెల 20 తేదీ నుండి ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ విద్యార్థులకు సూచించారు. శనివారం వరంగల్ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో అకాడమిక్ రివ్యూ నిర్వహించారు. ఇంటర్ బోర్డు రూపొందించిన అకాడమిక్ కాలెండర్ ప్రకారం విద్యార్థులను వార్షిక సిలబస్ ప్రకారం సన్నద్ధం చేస్తూ ఈ నెల 20 నుంచి 25 వరకు పూర్వ-వార్షిక పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లు తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈసందర్భనలో కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

జనశ్రీ జనార్ధన్‌కు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం ప్రధానం..

నవతెలంగాణ-వరంగల్



తెలుగు భాషా, సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం, తెలుగు కలల పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ రైటర్స్ ఫోరం వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్తంగా అందించే జాతీయ ప్రతిభా పురస్కారం తెలుగు కీర్తికి ఎంపిక అయినట్టుగా అధికారిక ఆహ్వాన పత్రాన్ని జన శ్రీ జనార్ధన్ అందుకోవడం హర్షదాయకం. తెలుగు భాషాభివృద్ధికి సాహిత్య రంగానికి జనార్ధన్ చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఈప్రతిభా పురస్కారం ఇవ్వడం జరిగిందని పురస్కార సంస్థలు అనడం వీరి ప్రతిభకు నిదర్శనం. ఈపురస్కారం అందుకోవడానికి ఈనెల 21వ తేదీ మంగళవారం విజయవాడ పట్టణంలోని శ్రీ కౌత్త పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగే పురస్కార ప్రధానోత్సవ సభకు రావలసిందిగా ఆసంయుక్త సంస్థల సమన్వయకర్త డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుండి వీరికి అధికారిక ఆహ్వాన పత్రం అందింది. ఈప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి పురస్కారానికి తనను ఎంపిక చేసిన నిర్వాహకులకు, డాక్టర్ కత్తిమండ ప్రతాప్‌కు జనశ్రీ జనార్దన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అన్నారం షరీఫ్ దర్గాలో సీపీ పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి:

మండలం లోని అన్నారం షరీఫ్ దర్గా లో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సీపీ అంబర్‌కిషోర్‌ఝా సందర్శించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాదర్, పూలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉత్సవాలను ప్రశాంతంగా ఏర్పాట్లు చేశారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు చూసుకున్నారని చెప్పారు.ఆయన వెంట సీఐ రాజ గోపాల్, ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బంది, దర్గా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జక్కి శ్రీకాంత్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఈనెల 10 నుండి 12 వరకు ఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి శ్రీకాంత్‌ను పలువురు ఘనంగా సన్మానించారు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్‌ను శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రజా సంఘ నాయకులు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ యంగ్ లీడర్స్ కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ యువజన అవార్డు గ్రహీత అంబేద్కర్ వాది జక్కి శ్రీకాంత్ పాల్గొనడం శుభ సూచకమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్‌పీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్, ప్రజా పార్టీ అధ్యక్షులు మల్లెపాక చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిలీ భాస్కర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, నరేష్ క్రాంతికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం జనవరి 19, 2025 www.navatelangana.com

మాషూక్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



హజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధి 40వ డివిజన్ కరీమాబాద్ ఉర్సు దర్గా ప్రాంతంలో ఈనెల 22 నుండి 24 వరకు జరుగనున్న ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం కమిషనర్ వివిధ విభాగాల అధికారులు దర్గా ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉత్సవాల నేపథ్యంలో దర్గా ఆవరణ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, గ్యాంగ్ వర్క్‌ల ద్వారా క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని, విస్తృతంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు జరగాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, మహేందర్, పీఠాధిపతులు నవీద్‌బాబా, ఉబేద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట మున్సిపాలిటీలో 9 గ్రామాల విలీనం..





- జాబితాలో 1/70 చట్టం పరిధిలోని రాజుపేట ఏజెన్సీ గ్రామం
- 60,181 జనాభాతో గ్రేడ్-2 మున్సిపాలిటీగా అవతరణ
- పట్టణం 58.31 కి.మీ విస్తీర్ణతకు పెరుగుదల
- రాష్ట్ర ప్రభుత్వతం గెజిట్ పబ్లికేషన్ విడుదల

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీలో 9 గ్రామ పంచాయతీలు విలీనమయ్యాయి. 1/70 పరిధిలోని రాజుపేట ఏజెన్సీ గ్రామంతో పాటు మహేశ్వరం, రాజపల్లె, రాములునాయక్ తండా, ముగ్ధుపురం, ముత్తోజిపేట, రాజుపేట, మాధన్నపేట, నాగుర్లపల్లె, పర్శనాయక్ తండా గ్రామాలు విలీనం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేశారు. మున్సిపల్ యాక్ట్ 2019 అమెండెడ్ ఆర్డీనెన్స్‌ను యాక్టు నెం.4 ఆఫ్ 2025 ప్రకారం మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నట్లు లీగల్ అఫేర్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ లా డిపార్టుమెంట్ సెక్రటరీ ఆర్.తిరుపతి గెజిట్‌ను విడుదల చేశారు. 9 గ్రామాల విలీనంతో నర్సంపేట మున్సిపాలిటీ పరిధి విస్తీర్ణం మరింతగా పెరుగుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 36,241 జనాభా కలిగిన నర్సంపేట విలీన గ్రామాలతో 52,937 పెరుగనుంది. 2025లో పెరిగిన జనాభా 60,181 కాగా ఓటర్లు ప్రస్తుత నర్సంపేట పట్టణంలో 29,000 ఓటర్లు ఉండగా ఇదికాస్తా 41,526 కు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటి దాకా పట్టణం కిలో మీటర్‌ల విస్తీర్ణత 11.52 ఉండగా 58.3 కు పెరుగనుంది. 24 వార్డులు ఉండగా గ్రామాల విలీనంతో దాదాపు మరో 10 వార్డులకు విస్తరించడానికి అవకాశం ఉందని అంచనా. 1/70 చట్టం పరిధిలోని రాజుపేట ఏజన్సీ గ్రామం కూడా మున్సిపాలిటీలో విలీనం కావడం విశేషమనే చెప్పొచ్చు. విలీనం ప్రక్రియలో ఏజెన్సీ పరిధిలోని రాజుపేట గ్రామం 1/70 చట్టానికి విరుద్ధంగా పట్టణ పరిధిలోకి విలీనం కావడం సాంకేతికంగా అడ్డువస్తుందని పలువురు భావించారు. అది అధిగమించి రాజుపేటను ఎలాగోలా మున్సిపాలిటీలో విలీనం చేశారు. మొత్తానికి గ్రేడ్-2 మున్సిపాలిటీగా 365-జాతీయ రహదారి నుంచి ముత్తోజిపేట, నెక్కొండ రోడ్డులోని ముగ్ధుంపురం, వరంగల్ రోడ్డులోని మహేశ్వరం, మాధన్నపేట రోడ్డు నుంచి మాధన్నపేట వరకు నర్సంపేట మున్సిపాలిటీగా అవతరించి విస్తరించనుంది.

● మున్సిపాలిటీలో విలీనం 9 జీపీలు.. 17,180 జనాభా..

మహేశ్వరం గ్రామం పట్టణానికి 4 కిలో మీటర్లు, 4120 ప్రస్తుత జనాభా కాగా 1288 గృహాలు, రాజపల్లె గ్రామం 5 కిలో మీటర్లు ఉండగా జనాభా1573, గృహాలు 375, రాములు నాయక్ తండా జనాభా 736, గృహాలు 185, ముగ్ధుంపురం జనాభా 2635, గృహాలు 649, ముత్తోజిపేట జనాభా 2613, గృహాలు 489, రాజుపేట జనాభా 1576 గృహాలు 675, మాధన్నపేట జనాభా 2006 గృహాలు 491, నాగుర్లపల్లె జనాభా 1405, గృహాలు 334, పర్శనాయక్ తండా జనాభా 517, గృహాలు 164 విలీనమయ్యాయి.

బ్లాక్‌మెయిలర్‌లకు బీఆర్ఎస్‌పై మాట్లాడే హక్కు లేదు

నవతెలంగాణ-నర్సంపేట



అధికారాన్ని అడ్డంపెట్టుకొని సామాన్యులను బ్లాక్‌మెయిల్ చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్‌పై మాట్లాడే హక్కు లేదని బీఆర్ఎస్ నాయకులు, రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో పట్టణంలో చోటామోటా నాయకులు వ్యాపార, వాణిజ్య, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ సెటిల్‌మెంట్‌లు చేస్తున్నారని విమర్శించారు. పట్టణంలోని మాధన్నపేట రోడ్డు, మల్లంపెల్లి రోడ్డులోని సర్వే నెంబర్ 111లోని 2800ల ఎకరాల ప్రభుత్వ భూమిలో 40 ఏండ్లుగా ప్రజలు ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారని తెలిపారు. వారికి హక్కులు కల్పించాల్సింది పోయి కంచె చేను మేసినట్లు ఇటీవల ఏకపక్షంగా చిరు వ్యాపారుల ఇంటిపైన వ్యాపార సంస్థలపై ఫిర్యాదులు చేసి బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకునికి మల్లంపెల్లి రోడ్డులో ఏజెన్సీ ప్రాంతంలోని సర్వే నెంబర్ 117/1/115బిలో రెండు ఎకరాలు కొనుగోలు చేసి అక్రమంగా వెంచర్ చేసి అమ్మకాలు చేస్తున్నాడని తెలిపారు. ఇతని ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నించారు. నెక్కొండ రోడ్డులో అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ చేశారని, రోడ్డును ట్రెంచ్ కటింగ్ చేసి అడ్డుకోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గం కొద్ది రోజుల్లో పదవీ కాలం ముగుస్తున్నందన అధికారులను బెదిరించి ఇంటి నిర్మాణాలు అనుమతులు లేవంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. పొద్దునో పార్టీ సాయంత్రానికో పార్టీ తిరిగే వారికి పార్టీల ఫిరాయింపుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. పట్టణాభివృద్ధికై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎనిమిది కిలో మీటర్‌ల సెంట్రల్ డివైడర్, లైటింగ్ పనులు అభివృద్ధి చేశారన్నారు. అర్బన్ మిషన్ భగీరథ ప్రాజెక్టు కింద రూ.32 కోట్ల నిధులతో 40 లక్షల లీటర్‌ల సామార్థ్యం కలిగిన ట్యాంకులను నిర్మాణం చేపట్టారని తెలిపారు. వరంగల్ రోడ్డు జంక్షన్, పాకాల రోడ్డు జంక్షన్‌ల అభివృద్ధి, మెడికల్ కాలేజి, టీహబ్ ఏర్పాటు వంటి అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కానరాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీయూఎఫ్ఐడీసీ కింద రూ.40 కోట్ల నిధులను మంజూరు చేయగా నేడు డ్రెయినేజీ కాల్వలు, సీసీ రోడ్డు పనుల నిర్మాణం చేపడుతుండడం మరిచిపోతున్నారన్నారు. ఇప్పటికైనా బ్లాక్ మెయిల్ అరాచకాలను, బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన పట్టణాధ్యక్షులు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, కౌన్సిలర్‌లు దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి సుధాకర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు రావుల సతీష్, సంపంగి సాలయ్య, చుక్క అనిల్, మద్దెల సాంబయ్య పల్నాటి సాంబయ్య, సందీప్, దొమ్మటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తా..



- రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ తెలిపారు. యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలలో ఆయన పాల్గొని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని, సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలోని అన్ని దర్గాల వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, సమస్యలు తెలుసుకోవాలని, దర్గాలను సందర్శించడం జరుగుతుందని చెప్పారు. గత రెండు రోజులుగా జహంగీర్ పీర్ దర్గా, అన్నారం దర్గాలను దర్శించుకుని ఇక్కడ సమస్యలు తెలుసు కుంటున్నానన్నారు. గత పది సంవత్సరాలలో ఏ వక్ఫ్ బోర్డు చైర్మన్ కూడా దర్గాలను సందర్శించి సమస్యల తెలుసుకోలేదన్నారు. వచ్చే ఉర్సు ఉత్సవాల వరకు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయించి శాశ్వత సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గొడుగు భిక్షపతి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, నాయకులు మోటపోతుల సారంగపాణి, ఈరగాని సాంబయ్య, రాజబాబు, మధుకర్, రవి, గొల్లపెల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు అన్నారు. శనివారం మండలంలోని లింగాపురం గ్రామ మహిళ సమాఖ్య కార్యాలయంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు, నర్సంపేట కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్యలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన పొందడం ప్రతిఒక్కరి భాధ్యత అన్నారు. బ్యాంకులో ఖాతా తీసుకోవడం మన హక్కు సంపాదించుకున్న డబ్బులను సురక్షితంగ పొదుపు చేసుకోవడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎన్నో రకాల ఆదాయ మార్గాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కి ఫోన్ చేసి న్యాయం పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సీసీ శ్రీలత, వీవోఎలు అనిత, శ్రీలత, సీఎ అశోక్, రైతు సంఘం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రాజు, సభ్యులు ఉపేందర్, కుమారస్వామి, మల్లన్న, సంస్థ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ముబీన్‌ఖాన్, ఫీల్డ్ ఆఫీసర్లు కీర్తన, స్పందన, కళాకారులు రాజేందర్, సాంబరాజు, గ్రామ మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్పెషల్ డ్రైవ్‌లో నాటు సారా స్వాధీనం

నలుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలం లోని తోపనిగడ్డ తండా, ఇందియా తండా గ్రామాలలో నర్సంపేట ఎక్సైజ్ అధికారులు, చెన్నారావుపేట పోలీసులు సంయుక్తంగా శనివారం ఉదయం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. తండాకు చెందిన బోడ బుజ్జి, లకావత్ రేణుక, గుగులోతు వెంకన్న, భూక్య రమేష్ పైన కేసులు నమోదు చేసినట్లు సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. పట్టుబడిన ఆ నలుగురి నుండి 16 లీటర్ల నాటు సారాను, 400 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశంతో పారదర్శకంగా ప్రజా పాలనలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని అధికారులు పేదలను గుర్తించాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం కట్ర్యాలలో ప్రజా పాలన దరఖాస్తుల సర్వే నిర్వహించారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను ఆయన పరిశీలించినట్లు నరుకుడు వెంకటయ్య తెలిపారు గ్రామంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రజా పాలనలో 6 గ్యారంటీల పథకాల ఎంపిక ప్రక్రియలో లబ్ధిదారులను పారదర్శకతతో గుర్తించాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్ విజయ్‌సాగర్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ, మండల గ్రామ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.



షరతులు లేకుండా పథకాలు అమలు చేయాలి

- పెండింగ్‌లో ఉన్న రైతుల బోనస్ వెంటనే చెల్లించాలి
- బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

నవతెలంగాణ- ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను ఎలాంటి షరతులు విధించకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా జాబు కార్డు ఉన్న ప్రతి సభ్యునికి పథకాన్ని అమలు చేయాలన్నారు. జాబ్ కార్డ్ హోల్డర్‌కు సంవత్సరానికి రూ.12000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి కేవలం రూ.6000 జమ చేస్తామంటూ వెల్లడించడం విడ్డూరమన్నారు. పథకం అమలులో అనేక షరతులు విధించి మండలంలో కేవలం 10 శాతానికి జాబ్ కార్డు హోల్డర్లకు లబ్ధిదారులుగా చూపెట్టడం శోచనీయమన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రైతుల ఖాతాలలో ఇంతవరకు బోనస్ జమ చేయలేదని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న రైతుల బోనసును వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలు గెలుపే ధ్యేయంగా బూటకపు హామీలు ప్రవేశపెడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని, ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని స్థానిక ఎన్నికలలో ఖచ్చితమైన తీర్పు ఇస్తారని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామనరసయ్య, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్, భాషబోయిన రాజు, మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్ కుమార్, భాషబోయిన ఐలయ్య, మచ్చిక అశోక్, శివరాత్రి శ్రీనుతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి: జడ్పీ సీఈవో

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలో రేషన్ కార్డుల వెరిఫికేషన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై సీతారాంపురం గ్రామంలో జరుగుతున్న సర్వేను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి రామిరెడ్డి శనివారం పరిశీలించారు. సర్వేను తొందరగా పూర్తి చేయాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదన్నారు. ఈనెల 20వ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో సర్వే పూర్తి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. కార్యదర్శులు భాను ప్రకాష్, రాజ్‌కుమార్, ఏఈఓ వసంత తదితరులున్నారు.

ఉద్యమకారుల సమావేశం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం, పరిష్కారం కోసం 19న మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్‌రెడ్డి కోరారు. ఈసమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డిలు వస్తున్న సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని, ఉద్యమకారుల పెన్షన్ మంజూరు, హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. బస్సులలో, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా గార్డు రూములను పరిస రాలను, పోలీస్‌స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన ప్రజలకు అందుబాటులో ఉండి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, నేరాలను అరికట్టేందుకు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మామునూరు ఏసీపీ తిరుపతి, సీఐ రాజ గోపాల్, ఎస్సై బి.ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జీవంజీ దీప్తికి మాజీ మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకున్న సందర్భంగా పర్వతగిరి మండలం లోని కల్లెడ ముద్దుబిడ్డ జీవంజీ దీప్తిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక అర్జున అవార్డు అందుకోవడంలో వరంగల్ జిల్లా గర్వించబడిందని దీప్తిని ప్రశంసించారు.

వీరభద్రస్వామి సన్నిధిలో అగ్నిగుండాలు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ఆవరణలో శనివారం ఉదయం భక్తులు అగ్నిగుండాలపై నడిచారు. మొదట పూజలు నిర్వహించి అగ్నిగుండాలపై అర్చకులు నడవగా పెద్దసంఖ్యలో సందర్శకులు అగ్నిగుండాలపై నడవడానికి పోటీపడ్డారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అగ్నిగుండాల్లో సందర్శకులకు ఇబ్బంది కలుగకుండా చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్‌రావు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం వీరభద్రస్వామి గ్రామపర్యటనతో బ్రహ్మోత్సవాలు ముగుస్తున్నట్లు ఈవో కిషన్ రావు, చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా తెలిపారు.

రైతుభరోసాపై క్షేత్రస్థాయి పరిశీలన



నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల్లో ఒకటైన రైతుభరోసాపై మండలంలోని ఓగ్లాపూర్‌లో రైతు భరోసా భూములను తహసిల్దార్ జ్యోతివరలక్ష్మిదేవి, ఏవో రాకేష్, ఆర్ఐ సంపత్, ఏఈఓ సోనీలు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.6వేల చొప్పున రెండు విడతలుగా రూ.12వేలను భూ భారతి పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసాని అందిస్తుంది. ఇండస్థలాల భూములు, రియల్‌ఎస్టేట్ భూములను నాలా కన్వర్షన్ చేసిన భూములకు మైనింగ్ భూములకు రాళ్లగుట్టలతో నిండి సాగుకుయోగ్యంగాని భూములను గుర్తించి రైతుభరోసా నుండి తొలగించుటకు గాను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రైతులు కనుకుంట్ల కొమురయ్య, మల్లయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని దేవస్థాన చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖరగుప్తా, మాజీ ఎంపీపీ అశోక్‌ముఖర్జీ, దేవస్థాన మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్యలు అన్నారు. కొత్తకొండలో వారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవస్థాన అభివృద్ధి ఎన్నడు లేనివిధంగా మంత్రి అభివద్ధి చేస్తుంటే నచ్చని వారు రాజకీయాలు చేయడం మానుకోవాలి అన్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారిని గుర్తించి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, గుడికందుల రాజు, నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పసుల రామ్మూర్తి పై కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-కమలాపూర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై కేసునమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలో విలేకరుల సమక్షంలో వర్గీకరణకు మద్దతు ఇచ్చే వారిని రాష్ట్ర బహిష్కరణ చేయాలని అదేవిధంగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగను కొట్టిచంపే పరిస్థితి వస్తుందని వ్యాఖ్యలు చేసిన రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలన్నారు. మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంకిల్ల రాజు మాదిగ, చిలివేరు సంపత్‌మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు శెనిగారపు రవీందర్‌మాదిగ, ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి నందునూరి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



నవతెలంగాణ-నక్కలగుట్ట

జీడబ్ల్యుఎంసీ 31వ డివిజన్ న్యూశాయంపేటలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను, ప్రజల సమర్పించిన దరఖాస్తులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి శనివారం పరిశీలించారు. ఇంటింటి సర్వే తీరు గురించి ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం స్వీకరించాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జీఎస్ఆర్

- శాయంపేటలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి సహకారంతో ప్రజ్వల్ సంఘం ఆధ్వర్యంలో ఉచితకుట్టు శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లను, కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారితే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు లేవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

- ఎంపీడీవో నిర్లక్ష్య వైఖరిపై ఎమ్మెల్యే జీఎస్ఆర్ ఆగ్రహం



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల ఫలాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు, ప్రజలకు ముందుస్తు సమాచారం ఇవ్వకుండా సర్వే చేపట్టడం పట్ల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎంపీడీఓపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 26న అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహారభద్రత కార్డుల పంపిణీ సర్వే తీరును శనివారం మండలంలోని పెద్దకోడెపాకలో పరిశీలించేందు కు వచ్చిన ఎమ్మెల్యే సత్యనారాయణకు స్థానికులు గ్రామస్తులకు ముందస్తు సమచారం ఇవ్వలేదని ఫిర్యాదుచేయడంతో అక్కడే ఉన్న ఎంపీడీఓ ఫణిచంద్ర ఇతర అధికారులపై ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే గండ్ర ఫోన్ చేసి ఎంపీడీఓ పని తీరు సరిగాలేదని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ కండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్రపరిశీలన చేసి గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరేలా లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఫిబ్రవరి 14,15 తేదీల్లో హనుమకొండ నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం మహాసభల కరపత్రాలను కేయూ పరిపాలన భవనం ముందు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అనేక విద్యరంగ సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం నర అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని విమర్శించారు.

విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు అధికార యంత్రం కూడా విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ మాహాసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలుజరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధమవుతామన్నారు.

ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు, యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు పరిమళ, గణేష్, అజయ్, వివేక్, పృథ్వీరాజ్ కళ్యాణ్, సందీ ప్, రాజకుమార్, ప్రదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కమిటీలతో నిమిత్తం లేకుండా కార్మికులను నియమించాలి

- టీఎండబ్ల్యుఈయూ సీఐటీయూ మండల అధ్యక్షులు ఆర్.కోటీశ్వర్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జీడబ్ల్యుఎంసీలో కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఉద్యోగంలోకి తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం కాజీపేట మండల అధ్యక్షులు రొంటాల కోటీశ్వర్ కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేయడం చేశారు. ఈ విషయం పై శనివారం 61వ మున్సిపల్ డివిజన్ హాజరు పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ గత ఆరు నెలలకు పైగా 60ఏళ్లునిండిన, చనిపోయిన, అనారోగ్యంతో పనిచేయలేని మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్‌కి దరఖాస్తు చేసిఆరునెలలు దాటుతున్నా ఇంతవరకు వాటికి మోక్షంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కమిటీ సమావేశం కాలేదనే పేరుతో కాలయాపన చేసేందుకే వాయిదాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 9న కమిటీ సమావేశం నిర్వహించి రీప్లేస్ చేస్తామనిచెప్పి వాయిదా వేసి తిరిగి 17న మళ్లీ కమిటీ సమావేశం నిర్వహిస్తామని చెప్పి మళ్లీ వాయిదా వేశారన్నారు. ఈవిధంగా వాయిదాలు వేస్తుంటే ఉపాధిలేక కుటుంబ పోషణ భారమై మున్సిపల్ కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కమిటీ సమావేశాలతో సంబంధం లేకుండా నియామకాలు చేయాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా కమి టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కాసుల కోసం కార్గో ఫ్రాంచైజీ నిర్వాహకుల కక్కుర్తి

- అదనపు వసూళ్ల కోసం పార్సిల్ మాయం
- ప్రశ్నించిన కస్టమర్‌పై దురుసుగా సమాధానం
- పార్శిల్ వచ్చి పదిరోజులైనా అందించని వైనం



నవతెలంగాణ-నక్కలగుట్ట

ఆర్టీసీ సంస్థ ప్రజలకు మరింతగా దగ్గరకావాలనే సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన కార్గో సేవలు కాసులకక్కుర్తికి అలవాటుపడిన వ్యక్తుల దురుసు ప్రవర్తనతో ప్రజల్లో అభాసుపాలవుతుంది. వివరాల్లోకి వెళితే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి ప్రైవేట్ సంస్థ హనుమకొండ పట్టణం బాలసముద్రంలోని తమ కార్యాలయానికి మెటీరియల్‌ను 10 రోజుల క్రితం కార్గోలో పంపించింది. ఈపార్శిల్ హనుమకొండ కొత్తబస్టాండ్‌లోని కార్గోపార్శిల్ కార్యాలయానికి చేరుకున్నా స్థానిక నిర్వాహకులు ఆ పార్శిల్‌ను గుట్టుచప్పుడు కాకుండా పక్కన పెట్టారు. కేంద్ర కార్యాలయం నుండి సమాచారం అందుకున్న ఆ సంస్థ ప్రతినిధి పార్శిల్ కోసం పలుమార్లు కార్గో ఫ్రాంచైజీ కార్యాలయానికి చేరుకుని సిబ్బందిని విచారించినా సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా దురుసుగా సమాధానం ఇస్తుండడంతో సంస్థ ప్రతినిధి పార్శిల్ వచ్చిన విషయం ఎందుకు సమాచారం అందించడం లేదని ప్రశ్నించడంతో మీకు చెప్పాల్సిన అవసరం లేదని మాకు పనిఒత్తిడి ఉంది. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని ఎదురుదాడికి దిగారు. దీంతో సంస్థ ప్రతినిధి ఆర్టీసీఆర్ఎంకు ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో ఫ్రాంచైజీ ప్రతినిధులు కార్యాలయంలో మూలన పడేసి ఉన్న పార్శిల్‌ను తీసుకువచ్చి ఆలస్యంగా తీసుకుంటున్నందుకు ఫైన్‌చెల్లించి పార్శిల్ తీసుకువెళ్లాలని అప్పుడే ఇస్తామని వాగ్వివాదానికి దిగారు. కార్గో సేవలను ఉపయోగిస్తున్న ప్రతీ వ్యక్తితో అమర్యాదగా ప్రవర్తిస్తూ ఆర్టీసీ సంస్థ, అధికారులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కార్గో సర్వీస్ సిబ్బంది వమ్ము చేస్తున్నారని ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ ప్రతినిధి ఆర్టీసీ అధికారులను కోరారు.

ప్రభుత్వ భూముల్లో జోరుగా సాగుతున్న అక్రమ మట్టిదందా

- పలుమార్లు పట్టుబడినా మారని అక్రమార్కుల తీరు
- అధికారుల ఉదాసీన వైఖరితోనే ఆగనిజోరు
- మల్లికుదుర్ల శివారులో అక్రమంగా మట్టి తరలింపు





నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి దందా వారం రోజులుగా నిర్వహిస్తున్నారని తెలిసి గ్రామ ప్రజలు శుక్రవారం రాత్రి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పలుమార్లు అధికారులకు పట్టుబడిన కఠిన చర్యలు తీసుకోకపోవడం మూలాన మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమార్కులు అక్రమ మొరం మట్టి దందా నిర్వహిస్తున్నారు. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 89లో గత కొద్ది రోజులుగా రాత్రిపూట ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిదందాను టిప్పర్లను, జేసిపి తో తరలి స్తున్నారు. గతంలో కూడా అక్రమమట్టి దందాను అడ్డుకుని పోలీసులకు టిప్పర్లను పట్టించిన కానీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా మైనింగ్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసామని గ్రామస్తులు పేర్కొన్నారు. రాత్రివేళలో ప్రభుత్వ భూమిలో హిటాచి, టిప్పర్లతో మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు . పర్మిషన్ తీసుకున్న సర్వే నెంబరు లో కాకుండా ప్రభుత్వ భూమిలో దాదాపు 5 నుంచి 6 ఎకరాల తవ్వకాలు జరుపుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న, ఏ ఒక్క మైనింగ్ రెవెన్యూ శాఖ, పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం మూలానే అక్రమార్కులకు అలుసుగా మారిందని అంటున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకునేలా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక మంత్రి స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకొని ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతున్నారని గతంలో గ్రామ ప్రజలు జెసిబి టిప్పర్లను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పినప్పటికీ, మరుసటి రోజే టిప్పర్ లను వదిలేయడం గమనార్హం. తిరిగి గ్రామస్తులపైనే కేసు పెడతానని బెదిరించడం జరిగింది అని గ్రామ ప్రజలు వాపోయారు. భూ బకాసురులకు అధికారుల అండదండలు ఉన్నాయని నిద్రావస్థలో మైనింగ్‌శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఉన్నారని ఇప్పటికైనా సర్వే నెంబరు 89 సర్వే చేసి అక్రమంగా మట్టి తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని శుక్రవారం రాత్రి గ్రామస్తులు కోరారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి

- 'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణలో డీటీసీ శ్రీనివాస్



నవతెలంగాణ-హసన్‌పర్తి

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలకు అవగాహన కల్పించడంలో 'నవతెలంగాణ' పత్రిక పాత్ర ఎంతో గణనీయమైనదని హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. శనివారం హనుమకొండ ఆర్టీఏ కార్యాలయంలో కమీషనర్ శ్రీనివాస్ 'నవతెలంగాణ దినపత్రిక-2025 నూతన క్యాలండర్'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాహనదారులు భద్రత నియమాలు పాటిస్తూ విధిగా సీట్‌బెల్ట్,హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం.సెల్‌ఫోన్ మాట్లాడుతూ వేగంగా నడపడం ద్వారా ఇతరులకు ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ కిషోర్‌బాబు, రమేష్‌రాథోడ్, వేణు గోపాల్, ఏఎంవీఐలు శ్రావ్య, కీర్తి, ఉదయ్, నవతెలంగాణ విలేకరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్‌వీ.వేణుగోపాలచారి



నవతెలంగాణ-దామెర

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరి స్తూ సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్‌వీ.వేణుగోపాలచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలని కోరారు. విద్యుత్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా బిల్లింగ్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. వినియోగదారుల సమస్యలను నివారించి సకాలంలో సేవలందించాలని తెలిపారు. ఓవర్‌లోడ్ ఉన్న గ్రామాల్లో అదనపు ట్రాన్స్ ఫార్మర్లను బిగించి రిపేరింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంబర్ ఆఫ్ ఫైనాన్స్ ఆర్.చరందాస్, టెక్నికల్ మెంబర్ రమేష్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరమణ, డివిజనల్ ఇంజనీర్ ఎ.విజయేందర్‌రెడ్డి, పరకాల ఏడిఈ జేవేందర్, ఏఏఓ స్వాతి, డివిజన్‌స్థాయి, ఏఈలు, దామెర ఏఈ గుర్రం రమేష్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని వేలేరు జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధి లోని వేలేరు శివారులోని బడి బయట పిల్లలను గుర్తించినట్టు క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ మొగిలిచెర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఈఓ వాసంతి ఆదేశాల మేరకు ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి, కాంప్లెక్స్ హెచ్ఎం గౌరిశెట్టి రాజన్నల పర్యవేక్షణలో బడిఈడు పిల్లలు బడిబయట ఉండకుండా బడిలోనే ఉండేలా వారిని గుర్తించి బడిలో చేర్పించనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా వేలేరులో 4వ తరగతి చదువుతూ బడికిరాకుండా ఉన్న విద్యార్థిని గుర్తించి బడిలో చేర్పించినట్లు పేర్కొన్నారు. 5నుంచి14 ఏళ్లలోపు విద్యార్థులను గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పించనున్నట్టు వివరించారు. 15 నుంచి 19ఏళ్ల మధ్య వయస్సు గల విద్యార్థులు విద్యను మానేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యలో ప్రవేశం కల్పించనున్న ట్లు తెలిపారు. వివరాలకు ఎంఆర్సీలో సంప్రదించాలన్నారు.

వాకర్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



నవతెలంగాణ-నక్కలగుట్ట

వాకర్స్ ఆధ్వర్యంలో శనివారం ఏకశిలా పార్కులో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రేరణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యకనిర్వాహక అధ్యక్షులు పెండ్లి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు, రోడ్ల నాణ్యత ప్రమాణాలు లేకపోవడం కూడా ఒక కారణమని రోడ్లు పాడైన ప్రాంతాల్లో మన వాకర్స్ మిత్రుల చేయూతతో మన డివిజన్‌లోని రోడ్లలో చిన్నచిన్న ప్యాచ్‌వర్క్‌లు చేయడానికి ఒక్క గ్రూపుగా ఏర్పడి బాధ్యతలు తీసుకొనుటకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కార్యవర్గం, ఏకశిలాపార్కు వాకర్స్ అసోసియేషన్, సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

మండలం నందనంలో పిట్టల లచ్చుమ్మ మృతి చెందగా టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్,యాకర సాంబయ్య, బండి సంపత్‌గౌడ్, జట్టబోయిన శ్రీనివాస్, మండల సత్యంగౌడ్, చెవ్వ సమ్మయ్య, బుర్ర కుమార్‌గౌడ్, పిట్టల రాజు, చిక్కు డురవి, చీకటి శ్రీనివాస్‌గౌడ్, మురారిక రాంబాబు పాల్గొన్నారు.

సర్వస్వతి పుష్కరాలపై వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్న సరస్వతి పుష్కరాల సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖదికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొని మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాల గురించి పీహెచ్‌సీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెడికల్ క్యాంప్స్, సిబ్బంది, కావాలిసిన సామాగ్రి, మందులు చేయాల్సిన ఏర్పాట్లు, వసతులు, ఫిబ్రవరిలో జరిగే మహాకుంబాభిషేకం, రాబోయే మహాశివరాత్రి తదితర కార్యక్రమ ఏర్పాట్ల గురించి యన్‌సివిబిడిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మదర్, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజెషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ ఎపిడోమాల జిస్ట్ భాషానాయక్, డాక్టర్ సుస్మిత సమక్షంలో పి.హెచ్.సి సిబ్బందితో రివ్యూ నిర్వహించి దిశా నిర్దేశం చేసి తగుసూచనలు చేశారు.

ఈ నెల 21న 3కె రన్ : డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ-ములుగు

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా యువతీ, యువకులకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించడం కోసం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పర్యవేక్షణలో 3కె రన్ నిర్వహించబడుతుందనీ ములుగు డిఎస్పి నలువాల రవీందర్ శనివారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల 18 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులు వారి మండలానికి చెందిన పోలీస్ స్టేషన్లో ఆధార్ కార్డుతో వివరాలు నమోదు చేసుకోగలరన్నారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులందరూ మంగళవారం రోజున ఉదయం 06- 30 నిమిషాలకు ములుగు పట్టణంలోని సాధన స్కూల్ ప్రక్కన ఉన్న ఓల్డ్ లారీ ఆఫీస్ దగ్గరలో హాజరు కాగలరన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారు. ఈ పోటీలలో పాల్గొనే యువతీ, యువకులకు వేరువేరుగా మొదటి బహుమతి రూ.7 వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.3వేలు అందజేయబడుతుందని ఆయన తెలిపారు.

ఈ నెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో విచారణ



కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాభితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామసభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, భూపాలపల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి సిద్ధార్థ, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి మాలోతు సతీష్ కుమార్, ఆర్ఐ రామస్వామి పాల్గొన్నారు.

గణపురం : ఈ నెల 20లోగా క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కావొద్దని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు ఇంద్రమ్మ ఆత్మీయత వంటి నాలుగు కార్యక్రమాలపై మండలంలో శనివారం సర్వే జరిగింది. మహదేవపూర్ మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ ఎంపీ ఓ ప్రసాద్ ఏఓ సుప్రజా జ్యోతి గ్రామ కార్యదర్శి సిహెచ్ కల్పన ఏఈఓ ధర్మేంద్ర పాల్గొని క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మాట్లాడారు.



ఎమ్మెల్యేకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వినతి

- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతిపత్రం అందించారు.అనంతరం సంఘం భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు గుండేటి సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు కొంత స్థలం ఇచ్చి విశ్రాంత భవనం కట్టించాలని, తెల్లరేషన్ కార్డులు వర్తింపజేయాలనే ముఖ్య డిమాండ్లపై మెమోరాండం అందజేశారు. తదనంతరం ఆ సంఘం 2025క్యాలెండర్‌ను గండ్ర సత్య నారాయణ రావు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సమ్మిరెడ్డి ఉపాధ్యక్షులు, కొలిపాక నర్సింగరావు గౌరవ సలహాదారులు కొండపాక సాంబయ్య కార్యదర్శి బొట్ల స్వామి ఉపాధ్యక్షులు, ఆషాడం రంగయ్య జాయింట్ సెక్రెటరీ, గోలి మోహన్‌రెడ్డి, రామస్వామి, తోట రాజయ్య, భీమయ్య, సర్వేశం, బండెల భూమయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



యువత క్రీడల్లో రాణించాలి

విజేతలకు బహుమతులు అందజేసిన దుద్దిల్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం మండలంలోని కిషన్‌రావుపల్లి గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందన్నారు. సాధ్యమైనంత వరకు ఏ క్రీడలోనైనా రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు. యువకులు కేవలం చదువులోనే కాకుండా క్రీడారంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందన్నారు. యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడారంగంలో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామియాదవ్, అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు రాహుల్, అడ్వాల మహేష్,కొండ రాజమ్మ పాల్గొన్నారు.



సింగరేణి కళాకారులకు జీఎం సన్మానం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఈసీఐఎల్ కంపెనీ అసోంలో జరుగుతున్న కోల్ ఇండియా స్థాయి సాంస్కృతిక పోటీలలో ప్రతిభ చూపిన భూపాలపల్లి ఏరియాకు చెందిన సింగరేణి కార్మిక కళాకారులను శనివారం జీఎం రాజేశ్వర్‌రెడ్డి తన కార్యాలయంలో సన్మానించారు. కూచిపూడి నత్యంలో కేటీకే వన్ గని జనరల్ మజ్దూర్ కార్మికుడు అడిచెర్ల శ్రీనివాస్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. భారతీయ జానపద గ్రూప్‌డాన్స్‌లో భూపాల్‌పల్లి కళాకారులు అడిచర్ల శ్రీనివాస్,ఎం కేశవులు జనరల్ మజ్దూర్ ఏరియా వర్క్ షాప్, యు. సురేష కోల్ కట్టర్ కేటీకే -1, జి. రవి జనరల్ మజ్దూర్ కేటికే- ఫైవ్, బి. రాజ్ కుమార్ జేఎంఈటి కేటీకే -1,జె. నరేష్ జనరల్ మజ్దూర్ కేటీకే- 8, ఆర్. విజయ్ కుమార్ జనరల్ మజ్దూర్ కెటికె - 5లో బృదం తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. సన్మానానంతరం జీఎం మాట్లాడుతూ కోల్ ఇండియా స్థాయిలో భూపాలపల్లి జెండాను ఎగరవేసి, పతకాలు సాధించినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం ఎస్. కవింద్ర, ఏజీఎం, (ఐఈడి) జోతి, ఏజెంట్ వెంకటరాంరెడ్డి, పర్సనల్ మేనేజర్ కె మారుతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, ఏఐటీయూసీ యూనియన్ జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, ఐఎన్‌టియు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. మధుకర్‌రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ సిలివేరి మురళీమోహన్, డిప్యూటీ పర్సన్ మేనేజర్లు గుండు రాజు, క్రాంతి కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, క్రీడాకారులు పాకా శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యోగాపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి శ్రీదేవి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్ ఆధ్వర్యంలో యోగా గురువు రఘుపతిచే యోగాపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు రఘుపతి మాట్లాడుతూ యోగా అంటే శరీర, మనస్సు, భావోద్వేగం, శక్తిస్థాయిలను అభివృద్ధి చేసే వ్యాయామ సాధనల సమాహారమని సూచించారు. యోగాలో శారీరక భంగిమలు, శ్వాస పద్ధతులు, ధ్యానం వంటివి ఉంటాయని, యోగా చేయడం వల్ల శరీర బలం, వశ్యత పెరుగుతుందన్నారు. యోగాను ప్రతి విద్యార్థి దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది !

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వెలిశాల పీహెచ్‌సి వైద్య సిబ్బంది

నవతెలంగాణ టేకుమట్ల

మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంతో అనారోగ్యంతో పీహెచ్‌సీకి వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పేదలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పీహెచ్‌సీలను ఏర్పాటు చేసి వైద్య అందిస్తోంది. అయితే కొంతమంది వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పీహెచ్‌సీల్లో వైద్యం చేయించుకోవాలంటే నిరుపేదలు జంకుతున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రానికి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. వెలిశాల ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారతో పాటు ఒక స్టాఫ్ నర్సు విధులకు హాజరు కావాలి. అయితే వీరు ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్య సేవలు అందించాలి. కానీ అందుకు విరుద్ధంగా సమయ పాలన పాటించకుండా వారికి ఇష్టమొచ్చిన సమయానికి రావడంతో షుగర్, బీపీ తదితర వ్యాధులతో బాధ పడుతున్న వారు ఆరోగ్య కేంద్రానికి వచ్చి తీవ్ర అవస్థలు పడుతున్నారు. వారు ఇచ్చిన హాజరు నమోదు చేసుకుని తర్వాత ఎప్పుడుబడితే అప్పుడే వెళ్లిపోతున్నారని మండల ప్రజలు, వ్యాధిగ్రస్తులు ఆరోపిస్తుండటం గమనార్హం. తాజాగా శనివారం 'నవతెలంగాణ' పీహెచ్‌సీని విజిట్ చేయగా అక్కడే ఒక్కరే నర్సు ఉన్నారు. ఆమెను వైద్యాధికారి గురించి ఆరా అడగగా 'మేడం వచ్చి వెళ్లిపోయారని సమాధానం ఇచ్చింది. మీకేం మందులు కావాలి. ఏమేమి ఇవ్వాలి అని అడిగారు' సమయపాలన పాటించని వైద్యులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా,డిఎఫ్ఓ రాహూల్ కిషన్‌జాదవ్, ఆర్‌డిఓ వెంకటేష్‌లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్‌టి.ఎస్. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ



గోపాలరావు, డిపిఓ దేవ్‌రాజ్, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిసిఓ సర్దార్‌సింగ్, డిడబ్ల్యూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 25 నుండి మినీ మేడారం

జాతర చివరి వరకు ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 25 నుండి మినీ మేడారం జాతర చివరి వరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో మేడారం సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ఏర్పాట్లపై, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, సీనియర్ అసిస్టెంట్లులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు శనివారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరలో ముందస్తుగా ఈ నెల 25 తేదీ నుండి జాతర చివరి వరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, దానికనుగుణంగా డాక్టర్లను ఫార్మసిస్టులను, ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను డిప్యూట్ చేస్తున్నామని, అందరూ మినీ జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి, ముందస్తుగా ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని, విధి నిర్వహణను నిర్వహించి, జాతరలో వైద్య ఆరోగ్య శాఖను, ప్రజాసేవలో ముందు వరుసలో ఉండేటట్లు కృషి చేయాలని వైద్యులకు, ఫార్మసిస్టులకు సూచించారు. జాతరకు



ముందస్తు మందుల నిల్వలను, సర్జికల్ పరికరాలను చూసుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టాలని వైద్య అధికారులకు ఫార్మసిస్టులకు సూచించారు. రోగులకు సేవలు నిమిత్తము పడకలను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .విపిన్ కుమార్, ఐటిడిఏ డిప్యూటీ డీఎంఎంహెచ్‌ఓ డాక్టర్. క్రాంతి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. రణధీర్ డాక్టర్. చంద్రకాంత్ ఇన్చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, ఎన్‌సిడి కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఎన్‌హెచ్‌ఎం అకౌంట్ ఇంచార్జి తిరుపతిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

మెయింటెనెన్స్ చార్జీలు పెంచాలి

-9వ రోజుకు చేరిన లారీల సమ్మె

-రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే కుటుంబాలతో ఆందోళన చేస్తాం

-లారీ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్

నవతెలంగాణ-గణపురం

గత నాలుగేండ్లుగా లారీల మెయింటెనెన్స్ చార్జీలు పెంచకుండానే లారీలు నడుపుతూ ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని గణపురం మండలం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నం జగ్గారావు ఆవేదన వ్యక్తం చేశారు. లారీల సమ్మె శనివారం తొమ్మిదో రోజుకు చేరిందన్నారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మెయింటెనెన్స్ చార్జీలు పెంచేలాకోల్ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యంతో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని, దానికి విరుద్ధంగా గత నాలుగేండ్లుగా చార్జీలు పెంచకుండా తమను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ ధర రూ.50ఉన్నప్పుడు చెల్లిస్తున్న అద్దెనే ఇప్పటి వరకు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నిసార్లు కిరాయి అద్దె పెంచాలని మొరపెట్టుకున్నా పెంచిన పాపాన పోలేదని, తప్పనిసరి



పరిస్థితుల్లో సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందని వారు వివరించారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, తమ కుటుంబాలతో కలిసి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సమ్మె కారణంగా ఎక్కడి లారీలు అక్కడే నిలిచిపోవడంతో బొగ్గు రవాణా స్తంభించిపోయింది.ట్రాన్స్ పోర్ట్ చార్జీలు పెంచేంత వరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గణపురం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నం జగ్గారావు, ఉపాధ్యక్షుడు సంక సాని మల్లారెడ్డి కార్యదర్శి కోడారి సాంబశివుడు,కోరె అశోక్, బోళ్ల సతీష్,లారీ యజమానులు దాసరి సంపత్, గండ్రాత్ సురేందర్, లక్కం కుమార్,కొవ్వూరి శ్రీనివాస్, అన్నం భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



సన్నధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి

తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నధాన్యానికి బోనస్ రూపాయలను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ప్రత్యేక సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం రైతు పక్షపాతి అంటూ ప్రకటించిన సన్న ధాన్యం బోనస్ క్వింటాల్కు 500 రూపాయలు కేవలం కొద్దిమంది రైతులకు మాత్రమే ఇప్పటివరకు జమ అయిందని అన్నారు. మండల వ్యాప్తంగా ఇంకా 50శతానికి పైగా రైతులకు బోనస్ డబ్బులు జమ కావలసి ఉందని అన్నారు. మండలవ్యాప్తంగా యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, సన్నధాన్యం బోనస్ డబ్బులు జమ అయితే వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడుతుందని రైతాంగం ఆశిస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫీ మాదిరిగానే సన్నధాన్యం బోనస్ కూడా కొద్ది మంది రైతాంగానికి అందడం చాలామంది బోనస్ కొరకు ఎదురు చూస్తూ ఉండడం జరుగుతోందని, బోనస్ డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ కావాలని, లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని సర్వే ప్రారంభించిన ప్రభుత్వం సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. సాగుదారులందరికీ రైతు భరోసా అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగం కోసం తమలు పరుస్తున్న పథకాలు మంచివే అయినా పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రుణమాఫీ సన్న ధాన్యం బోనస్ రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతులకు అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రెడ్డి పురుషోత్తంరెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, అంబాల మురళి, కాప కోటేశ్వరరావు, కట్ట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

వెంకటపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో రైతు భరోసాలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల అర్హుల జాబితా సర్వే ప్రక్రియను ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో సర్వే బీందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేసి, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. నర్సాపూర్‌లోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్దిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ ములుగు, వెంకట పూర్, విజయ భాస్కర్, గిరిబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మందకష్ణ మాదిగకు శాలువతో సన్మానం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాకు వచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రజాసేన స్థాపకులు బొమ్మ కంటి రమేష్‌వర్మ శనివారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతుకలు లక్ష డబ్బులుతో మాదిగలందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బొమ్మ కట్టి రమేష్‌వర్మ మాట్లాడుతూ జాతి కోసం 32ఏండ్లుగా పోరాడుతున్న కృష్ణ మాదిగకు తెలంగాణ ప్రజాసేన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు రొంటాల జనార్ధన్, ములుగు మండల అధ్యక్షులు రత్నం దామోదరం, వివిధ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం నిర్మించడానికి ముందుకు రావడంతో రాబోయే రోజుల్లో ఇందిరమ్మలబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకుగాను ప్రతి మండల కేంద్రంలో మండల కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లును నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, బీ ఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచులు గంగం సతీష్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదింటికల కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవేరబోతుంది

పేదవారి ఇంటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్‌రెడ్డి, జనగమ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి లక్ష్యం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దుహరీష్,మాసపేట రవీందర్‌రెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, గణపురం నాగేష్ ,మట్టి బాలరాజు, నల్ల మహేందర్ , గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, వద్ది ఎల్లయ్య, అల్వాల ఎల్లయ్య, పర్వతం యాదగిరి,ఉపేందర్‌రెడ్డి, బాబు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టీఆర్




నవతెలంగాణ-పాలకుర్తి

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీ రామారావు కషి చేశాడని టిడిపి మండల అధ్యక్షుడు గజ్జలి (ల్యాబ్) వెంకన్న అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించిన ఎన్టీ రామారావు పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి, ప్రజలకు పాలన సౌలభ్యం కోసం మండలాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఎన్టీ రామారావు బడుగు, బలహీన వర్గాల తో పాటు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి పసులాది ఉపేందర్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు గజ్జెల్లి విమల, మండల ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్, బయన బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ స్థూపం వద్ద ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా టీడీపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ వకోధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రాజకీయ చైతన్యం తెచ్చిన మహనేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి నీలం స్వామి, టీడీపీ మండల నాయకులు పేరబోయిన కుమార్, కోడితాల శేఖర్ కుమార్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాలను సేకరించాలి

- పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు చేసుకున్న వివరాల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సేకరించాలని తహసిల్దార్ పి.శ్రీనివాస్ సూచించారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని తొర్రూరు, శాతాపురం, పాలకుర్తి గ్రామాలను సందర్శించి లబ్ధిదారుల జాబితాను, వివరాల సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులతో పాటు కులగణన సర్వేలో రేషన్ కార్డులతో పాటు సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని తెలి పారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో పాలకుర్తి మండలానికి 942 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. రేషన్‌కార్డు లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థా యిలో పరిశీలించాలని, అర్హులను గుర్తించేందుకు చర్యలు చేపట్టాలని సూచించా రు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గడువులోగా దరఖా స్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గూడూరులో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎంపీడీవో రాములు పరిశీలించారు. రైతు భరోస, ఇందిర మ్మ ఆత్మీయభరోస, రేషన్‌కార్డుల లబ్ధిదారుల గుర్తింపు, ఇందిరమ్మ లబ్ధిదారుల గుర్తింపు పై ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఆర్ ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శులు భాషంపల్లి మహేష్ గౌడ్, కేమెడీ సతీష్, వెంకటాచారి, ఏఈఓలు రాధిక, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

నవతెలంగాణ-తరిగొప్పుల



ఎక్సైజ్ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు జనగామ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంకుశాపూర్, బొత్తలపర్రె, బోజ్యతండా, వాచ్య తండా, ఎర్రకుంట తండా గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్నారని ముందస్తు సమాచారంతో శనివారం దాడులు చేపట్టగా 6 లీటర్ల గుడుంబా, 5 కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని 250 లీటర్ల బెల్లం పానకాన్ని పట్టుకొని పానకాన్ని సంఘటన స్థలంలో ధ్వంసం చేయడం జరిగింది. గుడుంబా తయారు చేస్తున్న భూక్యలచ్చమ్మ, భూక్య కమల, మూడవత్ లక్ష్మణు లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎక్స్చేంజ్ సీఐ భాస్కరరావు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై నరేష్, హెడ్ కానిస్టేబుల్ ఎండి యాకూబ్, కానిస్టేబులు శ్రీనివాస్, సలీం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : గ్రామాల్లో తండాల్లో అక్రమంగా గుడుంబా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుమ్ముల బండ తండాలో ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపైదాడులు నిర్వహించారు. 250 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోయడంతో పాటు 10 కేజీల బెల్లాన్ని సీజ్ చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని స్థానిక తహసిల్దార్ చంద్రమోహన్ సమక్షంలో బైండోవర్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పద్మ, స్థానిక ఎస్సై రాజుతోపాటు ఎక్సైజ్ అండ్ సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదల పక్షాన సీపీఐ(ఎం) పోరాటం

23న జరిగే నిరసనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అర్హత ఉండి, ఇండ్లు లేని నిరుపేదల పక్షాన సీపీఐ(ఎం) ఎర్రజెండా పార్టీ పోరాటం చేస్తుందని చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. శనివారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో కామ్రేడ్ అపరాదపు రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ పాల్గొని మాట్లాడుతూ దళిత, గిరిజన ప్రజలే మండలంలోని ఇండ్లులేక ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వ భూమిల్ని గుర్తించి, ఇండ్లు లేని అర్హత కల్గిన నిరుపేదలకు స్థలం కేటాయించి, ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హతలున్నప్పటికీ పెన్షన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని, కాలయాపన చేసి, ప్రజల్ని ఇబ్బందులు పెడితే సీపీఐ(ఎం) పార్టీ తరపున పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆవుల ప్రభాకర్, కర్రె నాగరాజు, పురుమాని లింగయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే ఉద్యమిస్తాం : సీపీఐ(ఎం)




నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ ఇండ్లవద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఇంజనీరింగ్ ఏఈ స్వప్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి బాణాపురం, ఇందిరమ్మకాలనీ, ఏసీరెడ్డి నగర్, డబుల్ బెడ్ రూమ్ కాలనీ మూడవ విడత ఇందిరమ్మకాలనీ, ఎల్లముల, పెంబర్తి, సిద్దంకి, పెదరాంచెర్ల, చౌదర్‌పల్లి , శ్రీనివాసపురం, పోచన్నపేట కలుపుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రహదారికి కలుస్తుందని తెలిపారు. రోడ్డుపై బాణాపురం దగ్గర అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోవడం ఈ గ్రామాలకు నడిచి వెళ్లే ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతోపాటు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఇంజనీర్లు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామాల ప్రజలను అందరిని కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు పోతుకునూరిఉపేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పుతుకూనూరి కనుక చారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు సీపీఐ(ఎం) నేతల వినతి

బాణాపురంలో అండర్‌పాస్ నిర్మాణం ఏర్పాటు చేయాలని దానికి ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌లు వినతి పత్రం అందజేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎస్ రెడ్డి నగర్ కాలనీవాసులతోపాటు ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి తమ బాధను వివరించారు. ఈ విషయమై నేషనల్ హైవే అథారిటీకి ఈఎన్‌సి అధికారులకు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి దృష్టికి భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతానని హామీ ఇచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేందుకు, కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తిలో సిరిసన్నగూడెం, తీగారం, లక్ష్మీనారాయణపురం, తీగారం, అయ్యంగారి పల్లి, పాలకుర్తి గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో వేరువేరుగా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో గ్రామాలన్నింటిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వపథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. పేదలకు అండగా కాంగ్రెస్ జెండా నిలుస్తుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాల ఆరోపణలను గ్రామస్థాయిలో తిప్పికొట్టేందుకు కార్యకర్తలు కార్యోన్ముకులై సిద్ధంగా ఉండాలని తెలిపారు.

రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి దేశానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. గహ అవసరాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ లను అందించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈనెల 26 నుండి రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకంలో డబ్బులు జమ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు. అభివద్ధి సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందని వివరించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్‌జెండా ఎగురవేసి గ్రామాలను అభివద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజకీయాలకతీతంగా పారదర్శకంగా పనిచేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులను మోసం చేసిన ధరణిని రద్దుచేసి భూభారతిని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, భూభారతితో రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పథకాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, భేతి కుమార్, గాయల రవి, ముస్కు మహేందర్ రెడ్డి, మజ్జిగ కొమురయ్య, తొర్రూరు సొసైటీ డైరెక్టర్ ముస్కు సుధాకర్, నాయకులు ఎడవెల్లి సోమల్లయ్య, పెనుగొండ రమేష్,మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, బక్క పుల్లయ్య, గిలకత్తుల సుధాకర్, మజ్జిగ శ్రీశైలం, బండిపెళ్లి మనమ్మ, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు కడియంను విశ్వసించే పరిస్థితిలో లేరు : డాక్టర్ టీ.రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తానని మిడిసిపడుతూ, గోబెల్స్ ప్రచారం చేస్తూ, ప్రజల ఉసురు పోసుకుంటున్న కడియంను.. ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అందలం ఎక్కిన కడియం శ్రీహరి చెప్పేవి అన్ని.. అబద్ధాలేనని, అభివృద్ధి అంటూ గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఇచ్చిన ప్రపోజల్స్, మంజూరీలే చూపుతూ ప్రజల్ని మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని జిత్తుల వేషాలు వేసిన కడియంను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ కామెర్లు కమ్మినట్లు కడియం మాటలు సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితలను తిట్టడం కడియంకు ప్యాషన్ అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని, కడియం గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, మాజీ ప్రజా ప్రతినిధులు చల్లా చందర్ రెడ్డి, తాటికొండ సురేష్ కుమార్, మైబుపాషా, కనకం గణేష్, మాచర్ల రఘురాములు, రంగు హరీష్, రాజిరెడ్డి, గోవింద్‌అశోక్, శ్రీనివాస్, గుండె మల్లేష్, కమలేష్, హీరాసింగ్, చిట్టిబాబు, జై, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా సోమేశ్వర్



నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా పాలకుర్తికి చెందిన నాగ మల్ల (మణికంఠ) సోమేశ్వర్ ను నియమిస్తూ శనివారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. జనగామ ఆర్యవైశ్య మహాసభ భవనంలో జరిగిన మహాసభ సేవాదళ్ సమావేశంలో సోమేశ్వర్‌ను జిల్లా అధ్యక్షునిగా నియమించారు.

ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ చేపట్టు సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ ప్రధాన భూమిక పోషిస్తుందని తెలిపారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా నియమించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సోమేశ్వర్ కృతజ్ఞతలు కృతెలిపారు.

20న ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు జరుగుతున్న సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ఈనెల 20న సోమవారంప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శనివారం తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

విద్యలో రాణించాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని, విద్యార్థులు క్రీడలపట్ల దృష్టి పెట్టడంతో పాటు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపీడీవో రాములు సూచించారు. శనివారం మండలంలోని తొర్రూరు జే ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ బహుకరించిన స్పోర్ట్స్ టీ షర్టులను మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు మహాత్మా హెల్పింగ్‌హాండ్స్ చేస్తున్న కృషిఅభినందనీయమన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహకాలను అందజేశామని తెలిపారు. ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు క్రీడారంగం తో పాటు విద్యలో రాణించాలన్నారు. దాతల సహకారాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పెనుగొండ రమేష్, ఉపాధ్యాయులు బి. సూర్యప్రకాష్‌రెడ్డి, పి.భగవాన్, జూలూరి రమేష్, గౌసియా బేగం, యన్. రాజు, టి. జ్యోతి, టి. మమత, కూటికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్



సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో మూడేళ్లలో చేసిన పోరాటాలను అనుభవాలను, ఎదురైన సమస్యలను సవాళ్లను రాష్ట్ర మహా సభలో చర్చించుకుంటామని తెలియజేశారు.రానున్నమూడేళ్లలో చేయవలసిన కర్తవ్యాలను పోరాటాలు, ఉద్యమాలను చర్చించుకుంటామన్నారు.రాష్ట్ర మహాసభలో రాష్ట్రంలో జరగవలసిన పనులను తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కమిటీసభ్యులు కాటా సుధాకర్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు శోభ, మండల కమిటీ సభ్యులు ఎస్‌కే.ఇక్బాల్, నల్ల తీగలశ్రీను, నాయకులు ఎర్రరవి, నీరటి సారయ్య, వెంకటేష్, బొట్టు సమ్మయ్య, యాదయ్య, ముజాహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు న్యాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనపై మాజీమంత్రి కేటీఆర్ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నదని అన్నారు.

గత బీఆర్ఎస్ పాలనలో చేసిన లక్షల అప్పుకు వడ్డీ చెల్లిస్తోనే, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన హామీలు నెరవేర్చకపోగా, ప్రజలు ఆశీర్వదించి గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, మామిడ్ల శ్రీనివాస్, నాయకులు నక్క పాపయ్య, రాములు, కొండ వేణు, మహేష్, జంపాల శ్రీనివాస్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

నవతెలంగాణ-తరిగొప్పుల



కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన బంగి శివకుమార్‌ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శనివారం నియామకపుపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బంగి శివకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన కొమ్మూరు ప్రతాపరెడ్డికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ కార్యకర్తలను కార్యోణ్ముఖులను చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య, పింగిలి ఇంద్రారెడ్డి,మంద చంద్రయ్య, కల్వరాజు, ఎడ్ల నవీన్ కుమార్, అర్జుల పోశిరెడ్డి, సిరిగిరి దాసు, అరుణ్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కమ్యూనిస్టులు కృషి చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



దేశంలో లౌకిక,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టుల కృషి చేయాలని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.వెంగళ్‌రెడ్డి అన్నారు. శనివారం బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ప్రజా సం ఘాల నిరంతర రాజకీయ అధ్యయన తరగతులకు వెంగళ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతతత్వ హిందూ రాజ్యాన్ని స్థాపించడం కోసం బీజేపీ, ఆర్ ఎస్ఎస్ చేపడుతున్న విధానాలను వ్యతిరేకించాలని, ప్ర జాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలని ఇందుకోసం దేశంలో ప్రత్యామ్నాయ శక్తులుగా కమ్యూనిస్టులు ఎదగాలని సూచించారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలపేరిట ఆర్థిక వ్యవస్థను కట్టబెట్టడం లాంటివి కేంద్ర ప్రభుత్వం దుందుడుకు చర్యలకు నిదర్శనం అన్నారు. దేశంలో విద్య, వైద్యం, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని నిరంతరం యువతలో అభివృ ద్ధి చేయాలన్నారు.

కొఠారి కమిషన్ సిఫారసులను అ మలు చేస్తే ఎంతో మేలు అని, ఈ దేశం దారిద్ర దిగు వరేఖకు ఉండి దుర్భర జీవితం గడుపుతున్న ప్రజల ను దూరం ఉంచేది ఒక విద్య మాత్రమేనని, కానీ పా లకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్య మీద నిరంతరం బడ్జెట్లో తగ్గించుకుంటూ పోతున్నారని అన్నారు.

నూతన విద్యా విధానం-2020 చట్టాన్ని తీసు కువచ్చి విద్యను పూర్తిగా అన్ని వర్గాలకు దూరం చేస్తు న్నారని, ఇది దేశ అభివృద్ధికి ప్రజలను చేయడమేనని చెప్పారు.దేశంలో ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరే ట్ సంస్థల కనసన్నల్లో రాజకీయాల కొనసాగుతున్నా యన్నారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో ఉండ డం ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరం పెట్టడంలో భాగమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదరి శ్రీనివాస్, తోట బిక్షప తి, మద్దెల ఎల్లేష్, బిక్షపతి, లక్ష్మణ్, మునగా ల బి క్షప తి, భాషబోయిన సంతోష్, రాజుగౌడ్, సదానం దం, సారంగపాణి, దీన, శంకర్‌నాయక్, రాజయ్య, రాము లు, వెంకటేష్, రమాదేవి,రాజేందర్, రామ్మూర్తి, వెంక టరాజం,మనోహర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్
- బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- మరిపెడ

స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణన ప్రకారంగా బీసీ రిజర్వేషన్ అమలు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ కులగణను విజయవంతంగా పూర్తి చేసి రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల రాజకీయ అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బీసీల మెరుగైన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, గుండగాని వెంకన్న, డోర్నకల్ నియోజకవర్గం బీసీ అధ్యక్షులు ముత్యం రాకేష్, మరిపెడ మండల బీసీ అధ్యక్షులు ఉప్పల రమేష్, కార్యదర్శి కొత్తకొండ భరత్, నరసింహులపేట మండలం కులసంఘ అధ్యక్షులు అలువాల ఉపేందర్, గుంటి రవి, బీసీ యువ నాయకులు పవన్, సాయి, తాడురి రమేష్, అర్జున్,సాయి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-గూడూరు



అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం గూడూరు మండలం నక్కబండ, దామరవంచ గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలుకు లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేనిర్వహణకు ప్రజలు సహకారం అందించాలని ఆయన సూచించారు. సర్వేలో ఏమైనా సమస్యలు వస్తే కారణాలను రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పెద్ద చెరువు శిఖం భూములను కబ్జాల నుండి కాపాడాలి

- ఆక్రమణకు గురవుతున్న పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-గార్ల:



సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు శిఖం భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని వివిధ రైతు సంఘాల నాయకులు జడ సత్యనారాయణ, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కట్టెబోయిన శ్రీనివాస్, అలువాల సత్యవతిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయకట్టు రైతులు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ చెరువు మొత్తం దాదాపుగా 500 ఎకరాలకు పైగా చెరువు శిఖం భూములు ఉండగా, సుమారుగా 150 ఎకరాలకు పైగా చెరువు భూములను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా కలెక్టర్‌లు, ఆర్‌డీవోలకు వినతి పత్రాలు అందివ్వడం, అనేక పోరాటాల ఫలితంగా గతంలో సర్వే చేసి ట్రెంచ్ ఏర్పాటు చేసిన అధికారులు అ తరువాత నిర్లక్ష్యంగా వదిలి వదిలేయడంతో కబ్జాదారులు మళ్ళీ రెచ్చిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పెద్ద చెరువులో ఆక్రమంగా బావులు తవ్వించి, విద్యుత్ కనెక్షన్‌లు చేసుకోని, ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీటి కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెరువుకు హద్దులు ఏర్పాటు చేసి శిఖం భూములను కాపాడాలని లేనిఎడల దశలవారీగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో కె.ఈశ్వర్ లింగం, గడ్డిపాటి రాజారావు, వై.కృష్ణారెడ్డి,జి.సక్రు, మాజీ ఎంపీటీసీ రమేష్, జి.మురళి తారక్, వి.వెంకటేశ్వర్లు, కె.సత్యం, జె.వెంకన్న, ఎ.వెంకన్న, బి.మురళీ, అయకట్ట రైతులు టి.శ్రీనివాస్, పిచ్చయ్య, సాయిబాబా, వెంకటరెడ్డి, మినయ్య రమణ, జి.రాజన్న కె.మహేశ్వరావు తదితరులు ఉన్నారు.

గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య
- క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య ప్రభుత్వాన్ని శనివారం చిన్నగూడూర్ మండల కేంద్రంలో జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల వెటర్నరీ డాక్టర్ రామ్‌చందర్, ఉద్యమకారులు చిత్తారి సోమన్న , జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్యల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను గొర్రెల పెంపకం దారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. గొర్రెల పెంపకం దారుల హక్కుల సాధనకై కలిసికట్టుగా ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఈసందర్భంగా కోరారు. ఎన్నికల ముందు గొర్రెల పెంపకం దారులకు రూ.రెండు లక్షల గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈప్రభుత్వం కూడా గొల్ల కురుమలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జీఎంపీఎస్ మండల నాయకులు బొమ్మ లింగమూర్తి, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు చిత్తారి వెంకన్న, దోమల లింగయ్య, బొల్లు వెంకన్న, కొమ్ము మల్లయ్య, చిత్తారి వీరన్న, మురారి సురేష్, కొమ్ము కృష్ణ, కొంపెల్లి రామ్మూర్తి, చిత్తారి రవి, కొమ్ము ఉపేందర్, శంకర్ రమేష్, అనిల్, రాకేష్, కొమ్ము లక్ష్మీనర్సు, చిత్తారి సైజాన్, దోమల లింగన్న, మురారి కృష్ణ, చిత్తారి వెంకటేష్, వల్లపు ఎల్లయ్య, దోమల మదర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను పారదర్శకంగా పేదలకు అందించాలి..

- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ విస్తృతస్థాయి సమావేశం శనివారం ఇనుగుర్తి టౌన్ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన పేదలకు చెందే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో కావటి నరసయ్య, బండి సత్యం, తోట యాకమ్మ, ఆవుల ఉప్పలయ్య, మట్టపల్లి హరీష్, అనిల్, పేశెట్టి ఉప్పలయ్య సుంకరి జన్నయ, ఎస్‌కే.అమీర్, బూర వెంకటయ్య, గుజ్జునూరి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక ఉచితం



- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్



నవతెలంగాణ -మరిపెడ

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుకను ఉచితంగా ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయబోతుందని, ఇసుక అర్హులైన లబ్దిదారులకు చేరే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులకు బాధ్యతలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కుల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలంలో చేసిందన్నారు. పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వముగా పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈనేపథ్యంలోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. 96 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారురూ రూ.3కోట్ల 14 లక్షలను లబ్దిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. నియోజకవర్గంలో రూ:200 కోట్లతో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు ఆయన వివరించారు. రూ.26 కోట్లతో 100 పడకల హాస్పిటల్‌ను, ఫైనాన్స్ శాఖ అనుమతులతో నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ డి.సైదులు, మరిపెడ సీఐ ఎస్.రాజ్ కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్‌కే.తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, పట్టణ నాయకులు వీసారపు శ్రీపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎస్‌కే.అఫ్జల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కుడితి నరసింహారెడ్డి, అలువాల ఉపేందర్. భూక్య కృష్ణ, గండి వీరభద్రం, గుండ గాని వేణు, బోర గంగయ్య తదితరులు ఉన్నారు.

- **అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

మహబూబాద్ జిల్లా సిరోలు, డోర్నకల్ మండల కేంద్రాలలో జరిగిన పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ శంకుస్థాపనలు చేశారు. శనివారం సిరోలు మండలం కొత్తూరు (సి) గ్రామ శివారు గజిలి తండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే సీరోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి భూమి పూజ అనంతరం డోర్నకల్ మండలాలలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ మాలోతు నెహ్రూ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, సిరోలు మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ కాలం రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, అధికారులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యాధికారులు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలి

ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కురవి

బలపాల గ్రామంలో నూతన ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యాధికారులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈచక్కటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ మాలోతు నెహ్రూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, మండల కో-ఆర్డినేటర్ కాలం రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, మహబూబాబాద్ డీఎంహెచ్‌వో. అధికారులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ



సీరోలు మండల కేంద్రంలో పీహెచ్‌సీ సెంటర్‌కు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ శనివారం భూమి పూజ, చేశారు. ఈసందర్భంగా కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ మాలోతు నెహ్రూ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, సిరోలు మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ కాలం రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పున:ప్రారంభం



సీరోలు మండలం కొత్తూరు శివారు గుజిలితండా ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ శనివారం పున: ప్రారంభించారు.ఈకార్యక్రమంలో మహబూ బాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి, మహబూబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సీరోల్ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి మూడు మండలాల కో-ఆర్డినేటర్‌లు కాలం రవీందర్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవీం దర్‌రెడ్డి, సీరోలు, కురవి ఎంఈవోలు ఇస్లావత్ లచ్చిరాంనాయక్, బాలాజీ, మలిశెట్టి వేణు, జెర్రి పోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగుకే.. భరోసా..

రైతు భరోసా అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలు
తొలుత సాగుకు యోగ్యం కాని భూముల సర్వే
ఈ నెల 16 నుంచి 20 వరకు ప్రక్రియ..
21 నుంచి 24 వరకు గ్రామ సభలు
26 నుంచి రైతుల ఖాతాల్లోకి ..



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతు భరోసా పథకం అమలుకు సన్నద్ధమవుతుంది. ఈనెల 26 నుంచి మొదలు పెట్టనున్నట్లు ప్రకటించింది. గత ప్రభుత్వం రైతుబంధు పేరిట ఏడాదికి రూ.పదివేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతకు సాగు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పినప్పటికీ కొంత జాప్యం జరిగింది. ఎకరాకు రూ.15వేల చొప్పున అకౌంట్లలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల క్యాబినేట్ సమావేశంలో ప్రభుత్వం రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంది. అయితే సాగు భూములకే భరోసా అందిస్తామని వెల్లడించింది. ఎకరానికి రూ.12,000 చొప్పున జమ చేస్తామని పేర్కొంది. ఈ మేరకు తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది.

సాగుకు యోగ్యం కాని భూములకు నిరాకరణ

గత ప్రభుత్వం రైతుబంధు పథకంలో భాగంగా అన్నదాతకు పెట్టుబడి సాయం అందించింది. అయితే ఈసారి కొంత తగ్గే అవకాశం ఉంది. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇచ్చేందుకు నిరాకరించింది. లేఅవుట్లు, కాలువలు, రాళ్లు, రప్పలు గుట్టలు, రోడ్లుగా మారిన పంట భూములకు, పరిశ్రమలకు, గోదాములు, మైనింగ్ భూములకు, చెరువులు, ప్రాజెక్టుల కింద పోయిన భూములకు రైతు భరోసా అందించబోమని స్పష్టం చేసింది.

గ్రామాల్లో సర్వే..

తొర్రూరు మండలంలోని మున్సిపాలిటీ, 31 గ్రామ పంచాయతీల పరిధిలో 17వేల 200 మంది రైతులు ఉన్నారు. మొత్తం 35 వేల 273 ఎకరాల భూమి ఉంది. దీనిలో సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించేందుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టనున్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో ఈ ప్రక్రియ కొనసాగాలని ఉంది. ఏఈఓ తో పాటు రెవెన్యూ అధికారి పంట చేలను పరిశీలిస్తారు. సాగుకు యోగ్యం కాని భూముల వివరాలను సేకరిస్తారు. 21 నుంచి 24 వరకు ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరిస్తారు. వీటికి సంబంధించి మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరిస్తారు. అయితే గతంలో చాలామంది లేఅవుట్ చేసిన భూములపై సైతం సాగు పెట్టుబడి సాయాన్ని పొందారు. గుట్టలపై ఉన్న భూములను సాగు చేసినప్పటికీ పట్టాలు ఉండడంతో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. మైనింగ్ కోసం కొంతమంది రైతులు భూములను లీజుకు ఇచ్చారు. అలాంటి వారికి ఈసారి రైతు భరోసా వచ్చే అవకాశం లేదు.

అన్నదాతల్లో హర్షం..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు ఈఏడాది ఇబ్బందులు పడ్డారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించడంపై అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతుంది. గత ప్రభుత్వం మాదిరిగానే రైతులందరికీ ఈపథకాన్ని వర్తింపచేయనుంది. కేవలం సాగుకు యోగ్యం కాని భూములకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతోపాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12,000 చొప్పున ఇవ్వనున్నారు. గ్రామ సభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

16 నుంచి గ్రామాల్లో సర్వే..



రైతు భరోసా పథకానికి సంబంధించి ఈనెల 16 నుంచి 20 వరకు ఏఈవోలు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు గ్రామాల్లో సర్వే చేపడుతారు. 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం. 26 నుంచి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి. ఎకరానికి ఏడాదికి రూ.12,000 చొప్పున ప్రభుత్వం అందించనుంది. సాగుకు యోగ్యం కాని భూములకు మాత్రం ఈ పథకం వర్తించదు.

అజ్మీర భాస్కర్, మండల వ్యవసాయ అధికారి

పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం నెల్లికుదురు మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను స్వయంగా పరిశీలించారు. సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ సర్వే చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

రైతు భరోసా తనిఖీలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రైతు భరోసా పథకం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో బీడు భూములను గుర్తించేందుకు అధికారులు గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. కాని ఈకార్యక్రమం నామమాత్రంగా సాగుతుందని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వద్ద సరైన వివరాలు లేకపోవడంతో గ్రామాల్లోని స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం కొన్ని బీడు భూముల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారుల వద్ద సరైన డాటా లేకపోవడంతో నామమాత్రంగా సర్వే నిర్వహిస్తున్నారని మండలంలోని గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామాల్లో పకడ్బంధీగా బీడు భూములు, గుట్టలు, ప్లాట్లను గుర్తించి అసలు రైతులకు న్యాయం చేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులివ్వాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతిఒక్కరికి కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం ధర్నా చేసి మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్‌కివినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రేషన్ కార్డు కీలకం కాబట్టి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందాలంటే దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. లేని వెడల పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) పార్టీ ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న, నక్క సైదులు, బానోతు వెంకన్న, తోట శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, మందుల మహేందర్, బానోతు ప్రకాష్, తోట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహాలకు ఆస్తి పన్ను 50 శాతం తగ్గించాలి

- కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవినాయక్

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గృహాల ఆస్తిపన్నును 50 శాతం తగ్గించాలని మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవినాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మరిపెడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనం (కమ్యూనిటీ హాల్‌లో) కౌన్సిల్ చివరి సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డిలతో కలిసి ఆమె మాట్లాడారు. ఖమ్మం, సూర్యాపేట, తొర్రూర్, మహబూబాబాద్ మున్సిపాలిటీల కంటే మరిపెడ మున్సిపాలిటీలో అదనంగా ఇంటి ఆస్తి పన్ను విపరీతంగా పెరిగిందని ఆమె తెలిపారు. ప్రస్తుతం మహబూబాబాద్, తొర్రూర్, మున్సిపాలిటీలతో సమానంగా ఇంటి పన్ను ఉండే విధంగా చూడాలన్నారు. మారుమూల ప్రాంతాలైన గ్రామాలలో ఉన్న దానికంటే అదనపు రెట్టింపుగా ఆస్తిపన్ను మరిపెడలో ఉందని దీంతో పేద ప్రజలు, చిరు వ్యాపారాలు ఇంటి పన్ను కట్టలేని పరిస్థితి వస్తుందని ఆమె వివరించారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చేరే విధంగా చూడాలని కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి, పానుగోతు సుజాత వెంకన్న, రేఖ లలిత వెంకటేశ్వర్లు, బోడ పద్మ, గంధసిరి ఉపేంద్ర, జాటోతు కౌసల్య గణేష్, ఊరుగొండ శ్రీనివాస్, బానోత్ కిషన్‌నాయక్, ఎడెల్లి పరశురాములు, బి.హత్తి రామ్‌నాయక్, బి.శ్రీనివాస్‌నాయక్, బయ్య భిక్షం, కౌన్సిలర్లు ఉప్పల నాగేశ్వరరావు, ఎస్‌కే.మక్సూద్, వార్డు ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గుర్రాల రాములు, వార్డ్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

వార్డు సభలను పక్కాగా నిర్వహించాలి

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి శనివారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శాంతి కుమార్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 24 వరకు వార్డ్ సభలు నిర్వహించాలన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈపథకాలను అమలు చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన చర్యలపై వార్డు ఆఫీసర్లతో చర్చించారు. ఈనెల 21న 1వ వార్డు, ఐదో వార్డు, 9వ వార్డు, 13వ వార్డు సంబంధించిన సభలు నిర్వహించబడుతాయన్నారు. అలాగే 22న 14 వ వార్డు, 2వ వార్డ్, 6వ వార్డు, 10వ వార్డ్, 23 న 3వ వార్డ్, 7వ వార్డు, 11వ వార్డ్, 15వ వార్డ్, 24న 4వ వార్డు, 8వ వార్డు, 12వ వార్డు, 16వ వార్డులలో వార్డ్ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వేముల కట్టాస్వామి, ఆర్‌ఐ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



నవతెలంగాణ

6

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

ఆదివారం జనవరి 19, 2024

టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ డైరెక్టర్‌గా మామిడి శ్రీధర్‌పటేల్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

టెన్నిస్, క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ డైరెక్టర్‌గా భూపాలపల్లి మండలం గోర్లవేడు గ్రామానికి చెందిన మామిడి శ్రీధర్ టీ10 టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ డైరెక్టర్‌గా ఎన్నిక అయినట్లు జనరల్ సెక్రటరీ ఆశిష్‌కుమార్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శనివారం గొర్లవీడు గ్రామంలో వారి మిత్రబృందం ఆధ్వర్యంలో శ్రీధర్‌పటేల్ సన్మానం చేశారు. శ్రీధర్‌పటేల్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పదవులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌటం క్రిష్ణ, మర్రి రాము, లక్ష్మణ్, ఇర్ఫాన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకుల భద్రతను పటిష్టపరుచుకోవాలి

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఖాతాదారులతో లావాదేవీలు నిర్వహిస్తున్న ఆయా బ్యాంకుల మేనేజర్లు భద్రత చర్యలను పటిష్ట పరచుకోవాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వివిధ శాఖలకు చెందిన బ్యాంకులను ఆకస్మాత్తుగా పరిశీలించారు. బ్యాంకుల పరిసర ప్రాంతాలను నగదు బంగారం నిలువ చేసే లాకర్లను వాటి పనితీరును బ్యాంకుల మేనేజర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు బ్యాంకు మూసి వేసేముందు లాకర్లు పటిష్టంగా ఉన్నాయా సరిగా పని చేస్తున్నాయా గమనించాలన్నారు. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రుణగ్రస్తులు తమ బ్యాంకుల్లో తనక పెట్టిన బంగారం నిల్వలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసుకోవాలన్నారు. ఏటీఎంల వద్ద సీసీ కెమెరాలు అన్ని దిక్కుల ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బ్యాంకులలో సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనునిత్యం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.



సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

మహాదేవపూర్ డిప్యూటీ తహశీల్దార్ కష్ణ

ఆర్టీఐ 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

యునైటెడ్ ఫోరమ్ పర్ (ఆర్టీఐ) సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని మహాదేవపూర్ డిప్యూటీ తహాశీల్దార్ కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం తహాశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని,ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మహాదేవపూర్ మండల కన్వీనర్ దొడ్ల అశోక్, జిల్లా కమిటీ సభ్యుడు ముక్కెర వెంకటస్వామి,మండల సభ్యులు గోగుల శ్రీనివాస్, ఆయుబొద్దిన్ కూర తోట కష్ణమూర్తి పాల్గొన్నారు.



సహ చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ(యుఎఫ్) క్యాలెండర్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం నిఘా నేత్రంలా పని చేస్తుందని, పాలనలో పారదర్శకత, అధికారులు జవాబుదారితనంతో ఉండాలని, అవినీతి రహిత సమాజం మార్పు రావాలన్నారు. ప్రజలందరూ ఆర్టిఐ ఆయుధంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులకు నిబద్ధత ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఒక బ్రహ్మాస్త్రం లాగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేష్, జిల్లా కమిటీ సభ్యుడు మార్క శరత్‌బాబు, రాజిరెడ్డి, తిరుపతి, జంగంపల్లి సారయ్య, మోహన్, శ్రీధర్, ఓదెలు, అజయ్, ప్రశాంత్, రమేష్, కిషన్ పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే చేపట్టాలి

భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామాల్లో లబ్దిదారుల ఎంపిక కోసం సర్వే పకడ్బందీగా చేపట్టాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో అధికారులు చేపడుతున్న రైతు భరోసా,నూతన రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న తీరుపై ఆరాతీశారు. సర్వే బృందాలు పారదర్శకతతో వ్యవహరిస్తూ పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని ఆదేశించారు. అవకతవకలకు చోటివ్వకుండా అర్హులకు లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలన్నారు. లబ్దిదారులు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే మండల అధికారులను సంప్రదించాలని, అర్హులైన వారికి పథకాలు అందుతాయని ఆందోళన చెందవద్దన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి శ్రీజ, రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను శనివారం పార్టీ నాయకులతో కలిసి సతీష్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను తీసుకోవాలని విషయంతో పార్టీ తరపున రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిఈఆర్ క్లబ్ జిమ్ రూమ్ పునః ప్రారంభం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం సిఈఆర్ క్లబ్‌లోని జిమ్‌ను శుక్రవారం సాయంత్రం పునః ప్రారంభించినట్లు భూపాల్‌పల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి శనివారం ప్రకటనలో తెలిపారు. రెండేండ్లుగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్స్ లో భాగంగా ఈవీఎంల భద్రతా రూముగా సిఈఆర్ క్లబ్‌ను ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ఆనాటి నుండి జిమ్‌ను మూసివేశామని, తిరిగి గత మూడు నెలల క్రితం ప్రభుత్వం జిమ్ రూముని అప్పజెప్పడం జరిగిందన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి చొరువతో జిమ్ మిషనరీని ఫిట్ చేసి, రూమ్‌కు కలర్స్ వేయించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంఎస్ కవీంద్ర, ఏజెంట్లు వెంకట రాంరెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సర్వేలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



సర్వే పూర్తి చేయుటకు రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, సర్వే లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడానికి క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వేపై శనివారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో తప్పులు లేకుండా బాధ్యతగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్దిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాన్నారు. క్షేత్ర స్థాయి విచారణలో సమగ్రమైన ఖచ్చితమైన సరైన డేటాను సేకరించాలని అన్నారు. టీములు ప్రజలతో నేరుగా మమేకమై సమగ్ర సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు లబ్ది చేకూరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ యోగ్యమైన భూములకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు లబ్ధి చెకూర్చేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయని తెలిపారు. వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే 20వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉన్నదని, వేగం పెంచాలని సూచించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాల్సిన భాద్యత మనపై ఉందని జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మండల ప్రత్యేక అధికారులు సర్వే పై మరింత ఫోకస్ చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి,అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



వాహనదారులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

ర్యాలీ ప్రారంభించిన డిఎస్పి నలువాల రవీందర్

నవతెలంగాణ-ములుగు

వాహనదారులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలనీ రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా వాహనాల ర్యాలీని డీఎస్పి నలువాల రవీందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం ములుగు పట్టణంలో ఎన్హెచ్ 163పై బండారుపల్లి క్రాస్‌రోడ్ నుండి ఆర్టీవో కార్యాలయం ములుగు వరకు దాదాపు 200ఫోర్ వీలర్ వాహనాలతో (ఆటో, టాటా మ్యాజిక్, ట్రాలీ) ర్యాలీ నిర్వహించి ములుగు పట్టణ ప్రజలకు రోడ్ భద్రతపై అవగాహనా కల్పించారు. ర్యాలీ అనంతరం ఆర్టీవో కార్యాలయం ప్రాంగణంలో వాహానాదరులకు, లైసెన్స్, ఇన్సూరెన్సు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మాట్ లేకుండా ప్రయాణం, సీట్ బెల్ట్, రాంగ్ రూట్ వంటి తదితర రోడ్ భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీని, డీస్పీ ములుగు నలువాల రవీందర్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ములుగు సీఐ, వి శంకర్, ములుగు ఎస్ఐ, సీహెచ్ వెంకటేశ్వరావు, రవాణాశాఖ అధికారి బి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లెక్సీలను చింపేయడం పిరికి చర్య

ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్

నవతెలంగాణ-చిట్యాల



బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపివేయడం పిరికి మాలిన చర్య అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలోని కైలాపూర్ శివారులో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు దుండగులు నిన్న రాత్రి చింపి వేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దగ్గర పడుతున్న వేళ వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు బీఆర్ఎస్ నాయకులపై అక్కసుతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పదేండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ రోజు ఇలాంటివి నీచమైన చర్యకు పాల్పడలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో అలాంటి వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్‌రావు, ఎరుకొండ రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దామెర రాజు, చిలుముల రమణచారి పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో బయటపడ్డ మావోయిస్టుల సొరంగం

నవతెలంగాణ-మహదేవపూర్

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తు న్నారు. ఇప్పటికే దాదాపు 20మంది మావోలను బలగాలు హత మార్చేశాయి.ఈ క్రమంలోనే మావోయిస్టుల సొరంగం బయటపడింది. తాళిపేరు నది సమీపంలో భారీ బంకర్‌ను గుర్తిం చాయి భద్రతా బలగాలు.సొరంగంలో సకల వసతులు ఏర్పాటు చేసుకున్నారు. దేశవాళి రాకెట్ లాంచర్లు తయారు చేసే ఫౌండ్రీ మిషన్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. విద్యుత్ లైన్ నిర్మించే సిల్వర్ వైర్, ఆయుధాలను గుర్తించారు. బాంబులను మావోయిస్టులు ఈ సొరంగంలోనే తయారు చేసుకుంటున్నట్టు భద్రతాదళాలు గుర్తించాయి. తుమిరెల్లి ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఈ భారీ సొరంగాన్ని గుర్తించారు. ఈ చర్యతో మావోయిస్టులకు కోలుకోలేని షాక్ తగిలిందని చెప్పాలి. ఇదిలా ఉండగా.. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులే టార్గెట్‌గా భద్రతా బలగాలు దాడులు చేస్తున్నారు. ఒక్క జనవరి నెలలోనే దాదాపు 35మంది వరకు నక్సలైట్లను భద్రతా బలగాలు చంపేశారు.

సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయాల్సిందే..

ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-భూపాలపల్లి



సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి, ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయాల్సిందేనని, ఆకాంక్ష కోరికలను నెరవేర్చేందుకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేల గొంతులు లక్షల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకష్ణ మాదిగ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని సింగరేణి అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశానికి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి అధ్యక్షత వహించగా మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. గత 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణకు కొందరు అడ్డుపడుతున్నారని, వారికి డప్పుతో ఆకాంక్ష తెలపాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మద్దతు పలుకుతున్నాయి అన్నారు. ఎస్సీలలో 59కులాలు ఉండగా 58 కులాలు వర్గీకరణకు మద్దతు పలుకుతున్నాయని ఒక్క కులం మాత్రమే వ్యతిరేకిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగకపోవడంతో ఈ మధ్యకాలంలో జరిగిన 11 వేల టీచర్ పోస్టులలో మాదిగ ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమానికి ఇంటికో డప్పుతో హాజరు కవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బొల్లి బబు, గాజుల బిక్షపతి, దోర్నాల రాజేందర్, అంత అరుపుల సురేష్, తూడిచర్ల దుర్గయ్య, ఓదెలు, పూలక్క, కొండ లక్ష్మి, శారదలతో పాటు జిల్లాలోని 12 మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు హాజరయ్యారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జవహర్ నవోదయ విద్యాలయాలు మామునూరు, చొప్పదండిలలో ప్రవేశాల కొరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ అధికారులు కేటాయించారు. భూపాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి లు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో 240 మంది దరఖాస్తు చేసుకోగా 167 మంది హాజరైనట్లు 73 మంది గైర్హాజరు అయినట్లు. కాటారం పరీక్షా కేంద్రంలో 115 మంది దరఖాస్తు చేసుకోగా 92 మంది హాజరైనట్లు 23 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి తెలిపారు. పరీక్ష నిర్వహణ పట్ల పరీక్షా కేంద్రాలలోని సదుపాయాల పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. పరీక్షల కేంద్రాల తనిఖీ లో చీఫ్ సూపరింటెండెంట్‌లు ఉమారాణి, లక్ష్మీ ప్రసన్న, సిఎల్‌ఓలు షకిల్ అహ్మద్, పి. రమేష్, కుసుమ కృష్ణమోహన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుని సెల్ షాపులో చోరీ

20వేల విలువ చేసే వస్తువుల అపహరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వికలాంగుని సెల్ షాపులో చోరీ చేశారు. దాదాపు 20వేల రూపాయల విలువచేసే పాత సెల్‌ఫోన్‌లు వాటికి కావాల్సిన సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు బాధితుడు హరిలాల్ తెలిపారు. బాధితుడి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నగరంపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు హరిలాల్ గణపురం మండల కేంద్రంలోని ధర్మరావుపేట రోడ్డుకు ఒక డబ్బాను కిరాయికి తీసుకొని సెల్‌షాప్ రిపేరు చేస్తుండేవాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు డబ్బాకు ఉన్న రేకును తీసేసి చెక్కలను విరగగొట్టి పాత సెల్‌ఫోన్‌లు సామాగ్రి దొంగిలించినట్లు తెలిపాడు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

నందమూరి తారక రామారావు కారణజన్ముడు

టిడిపి భూపాలపల్లి ఇన్‌చార్జి మొక్కిరాల జనార్ధన్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



నందమూరి తారక రామారావు ఓ కారణజన్ముడు అని టిడిపి భూపాలపల్లి ఇన్చార్జి మొక్కిరాల జనార్దన్ రావు అన్నారు. శనివారం ఉమ్మడి తెలుగురాష్ట్రం ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి మొక్కిరాల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రావు మాట్లాడుతూ తెలుగోడి ఆత్మగౌరవ కోసం రాజకీయ పార్టీని స్థాపించి సంచలనం సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో మార్చి 29 1982 తెలంగాణ గడ్డమీద హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీ స్థాపించి చైతన్య రథంపై9 నెలలు సుడిగాలి పర్యటన చేసి అధికారంలోకి రావడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ సమాజాన్ని పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన, మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు, బీసీ సాధికారత ఎస్సీ ఎస్టీ మైనార్టీ పథకాలు, ఆడపడుచులకు ఆస్తిలో సమానహక్కు మహిళా రిజర్వేషన్లు బలపరిచిన ఘనత ఎన్టీఆర్‌కి దక్కుతుందన్నారు. విద్య వైద్యం పక్కా ఇండ్లు వద్ధప్య పింఛన్ ఉచిత కరెంటు ఘనత నటసార్వభౌముడు ఆరాధ దైవం నందమూరి తారక రామారావుదే అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల కోసం పని చేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి మాచర్ల నగేష్, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, జిల్లా నాయకులు బయ్యన మహేందర్, బయ్యన సంధ్యారాణి, దండుగుల అశోక్, నల్ల రవి పాల్గొన్నారు.

చిట్యాల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కొత్తూరు జయపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అభిమానులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు అనంతరం టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ అడహక్ కమిటీ సభ్యుడు కోడెల భద్రయ్య మాట్లాడుతూ సినిమా రంగంలో అనేక పాత్రలు పోషించి నటస నటసార్వభౌమ విశ్వ విఖ్యాతగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. బీసీలకు పెద్దపీట వేసి అణగారిన వర్గాలకు రాజకీయ పునాదులు వేసిన మహనీయుడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నటరత్న ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ఈ నెల 31వరకు పొడిగించారని, రెన్యూవల్ కొత్తది చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దూడపాక సాంబయ్య, గుమ్మడి శంకర్, సామల సాంబయ్య సూత్రపు వంశీ, కుర్ర సుబ్బారావు, మల్లయ్య, మోదుగుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఎన్టీఆర్ అభిమాన నాయకులు ఆనకారి ప్రభాకర్, ప్రజాసేవకుడు గుడాల శ్రీనివాస్, పోతా వెంకటస్వామి. డాక్టర్ సతీష్ డాక్టర్ అయోద్దీన్, జాడి గట్టయ్య, జర్నలిస్ట్ కేదారి ప్రవీణ్, కోలా అశోక్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్టీ రామారావు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలను కొనియాడారు. దివంగత నేత కీర్తిశేషులు దుద్దిళ్ల శ్రీపాదరావును అసెంబ్లీలో స్పీకర్‌గా ఏకగ్రీవంగా ప్రజాస్వామ్యంలో నిబద్ధత నాయకునిగా ప్రతిపక్ష నాయకునిగా కీలకపాత్ర పోషించి శ్రీపాదరావును స్పీకర్‌గా చేశారని అన్నారు.

గణపురం : ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడవాలని టిడిపి జిల్లా నాయకులు ఆర్పి గణేష్‌రాజ్ పురోహిత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవలందించడని కొనియాడారు. సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతికాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు సిరిగినేని బాబురావు, దండుగుల అశోక్, ప్రభాకర్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

అప్పన్న హస్తం కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జీపీ కార్మికుడు ఆకినపల్లి వీరయ్య ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. తనకు ఛాతిలో గడ్డలు కావడం వల్ల ఆపరేషన్ కోసం లక్ష రూపాయల ఖర్చు అవుతుందని, తాను భూమి లేని నిరుపేదనని, ఆపరేషన్ కోసం తనకు సాయమందించాలని వీరయ్య కోరుతున్నాడు. తనకు త్వరగా ఆపరేషన్ చేయకపోతే ప్రాణానికే ప్రమాదం పొంచి ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారని, మానవతాదృక్పతంతో తనకు సాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. సహాయం చేయాలనుకునేవారు మీకు తోచినంత 8179604650 నెంబర్‌కు ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని కోరారు.

పుష్కరాల సందర్భంగా కాలేశ్వరం

బస్టాండ్ నిర్మాణం కోసం రూ.3కోట్ల95లక్షలు మంజూరు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని కాళేశ్వరంలో ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే 'సరస్వతి పుష్కరాల' దృష్ట్యా ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ.3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాలేశ్వరం బస్టాండ్ నిర్మాణం కోసం మూడు కోట్ల 95 లక్షలు మంజూరు చేసినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97డిపోలు, బస్‌స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని, అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక సదుపాయాల కల్పనపై దష్టి పెట్టామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడపకు చేర్చాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట



ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క గడపకు చేర్చాలని, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీతో పాటు 14 ఎంపీటీసీ స్థానాల్లో 14 కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లూరు నుండి కమలాపురం గ్రామం వరకు ఉన్న ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఒక్కో ఎంపీటీసీ స్థానం పరిధిలోని ఒక్కో క్లస్టర్ల వారిగా, ఒక్కో క్లస్టర్ కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇంచార్జి లను నియమించారు. ఈ సందర్భంగా మైల జయరాంరెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అన్నారు.



రిలే దీక్షలకు సహకరించాలని కేటీపీపీ సీఈకి వినతి

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20నుండి రిలే దీక్షలు చేస్తున్నామని, దీనికి సహకరించాలని జేఏసీ ఆధ్వర్యంలో కెటిపిపి సిఏకి వినతిపత్రం అందించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20 నుండి 24వ వరకు జరిగేరిలే నిరాహార దీక్షలకు అవకాశం కల్పిస్తూ సహకరించాలని జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ అండ్ కన్వీనర్‌తో పాటు జేఏసీ కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.



కళాబృందంచే అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి మహాదేవపూర్ మండలంలోని ముకునూరు, నీలంపల్లి, దమ్మురు గ్రామంలో శనివారం పరిసరాల పరిశుభ్రత మత్తు పదార్థాలపై ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సెగ్గం శిరీష కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్లు కళ్యాణి రఘురాం పర్యవేక్షకులు సోనాజీ సూపర్వైజర్ లక్ష్మి ఏఎన్ఎం ఆశ వర్కర్లు కళాకారులు పాల్గొన్నారు.



బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని దుబ్యాల గ్రామంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ శనివారం దుబ్యాల గ్రామానికి చేరుకుని రవి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ దూడపాక సుమన్, జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మారపెల్లి బిక్షపతి, మండల అధ్యక్షుడు సంగి రవివర్మ, శ్రీకాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

నవతెలంగాణ-మంగపేట



బస్టాండ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని సంబంధిత గుత్తేదారుని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు. మంగపేట బస్ స్టేషన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని (కేజీబీవీ పాఠశాల) సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గంపోనిగూడెంలోని మార్కెట్ గోడౌన్ ల వద్ద ఉన్న ఆదివాసి సమ్మక్క సారలమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వత్తి స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, వ్యవసాయ శాఖ మండల అధికారి నేదునూరి చేరాలు, ఎంపీపీ మమత, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఏఈఓ ఆక మహేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శులు సురేష్, సలీం, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ



రాష్ట్ర కమిటీ కీలక నేత బడే చొక్కారావు మృతి



నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈనెల 16న (గురవారం) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్-మారేడుబాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మతిచెందారు. రెండ్రోజుల క్రితం మావోలు, భద్రతా దళాలకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో చొక్కారావుతో పాటు 18 మంది నక్సల్స్ మృతి చెందినట్లు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. ములుగు జిల్లా కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు.. మావో సిద్ధాంతాలకు ఆకర్షితుడై పార్టీలో చేరాడు. 30ఏళ్లుగా ఆయన నక్సల్ ఉద్యమంలో వివిధ హెూదాల్లో పని చేశారు. కరోనాతో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న హరిభూషణ్ చతిస్గడ్ రాష్ట్రంలో 21జూన్ 2021లో మృతి చెందగా.. కేంద్ర కమిటీ బడే చొక్కారావుకు ఆ బాధ్యతలు అప్పగించింది. ఎన్నో ఏళ్లుగా పలు రాష్ట్రాలకు ఆయన మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం చొక్కారావుపై రూ.50లక్షల రివార్డు ప్రకటించగా.. తెలంగాణ రాష్ట్రం సైతం రూ.25లక్షల రివార్డు ప్రకటించింది. కాగా, ప్రస్తుతం ఎదురుకాల్పుల్లో ఆయన మృతి చెందారు.కాగా బడే ఎల్లయ్య-బడే బతుకమ్మల చిన్న కుమారుడు బడే చొక్కారావు తండ్రి చదువుకునే వయసులోనే మృతి చెందాడు. తల్లి బతుకమ్మ మాత్రం గుడిసెలోనే ఉంటూ వృద్ధాప్యంలో ఇబ్బంది పడుతుంది. ఇతనికి నలుగురు అక్కలు ఒక అన్న ఉన్నారు. అయితే అన్న, ముగ్గురు అక్కలు చనిపోయారు. చొక్కారావు భార్య రజితను సైతం 2023లో పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మంగపేట మండల కమ్మ సంఘం, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ అభిమానుల ఆద్వ ర్యంలో మంగపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహానీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ దయాని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీ యాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన, స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాసరావు, నర్ర శివప్రసాద్, జాగర్లమూడి నాగేశ్వర రావు, ఎల్వీజీ.నాయుడు,వల్లెపల్లి శివప్రసాద్, తోట రమేష్, కొడవలి రఘు, నర్రా శ్రీధర్, పచ్చా శేషగిరిరావు, పోతుమర్తి రమేష్, పోతుమర్తి రాణి, కొప్పాక హన్మంతరావు, మండవ రామకష్ణ, మలినేని వెంకటేశ్వర రావు ,నందిగాం కష్ణ, ఎల్వీ .ముత్యాలు, పత్తిపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేడు ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అయ్యూబొద్దీన్ శనివారం ప్రక టనలో పేర్కొన్నారు. ఆదివారం మాను కోటలో జరిగే తెలంగాణ ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస రావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండలం నుండి ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఆనాడు అడ్డుపడిన తెలంగాణ ద్రోహులను తరిమికొట్టిన ఘనత ఉద్యమకారులకు దక్కుతుందని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో ఉద్యమ కారులను గత కెసిఆర్ ప్రభుత్వం విస్మరించిందని, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల మేరకు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశానికి తరలివెళ్లిన నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

ఏబిసిడి వర్గీకరణ జరపాలని హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే 1000గొంతుకలు లక్ష డబ్బులు మహాసభను విజయవంతం చేయడానికి శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని నిర్వహించే ఎమ్మార్పీఎస్ సన్నాహక సభకు మహాదేవపూర్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ నేతలు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య నాయకులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల దరఖాస్తులు పరిశీలన ప్రక్రియలో భాగంగా శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వెరిఫికేషన్ ప్రారంభమైంది. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాంనగర్ గుడి బడి ప్రదేశంలో దరఖాస్తులు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకుంది. దరఖాస్తులు పేద ప్రజలకు చివరి పేద ప్రజలకు రేషన్ కార్డు ఉంటేనే పథకాలు అమలు అవుతాయని పథకాలు వర్తిస్తాయని సదుదేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో 16వ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ కమిషనర్ రాజేశ్వర్, స్పెషల్ ఆఫీసర్ సిద్ధార్థ్,వార్డ్ ఆఫీసర్లు, కొత్త ప్రియాంక. భూపల్లి నారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

ఫిబ్రవరి 7న మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శనను దళితులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటి స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ అధ్యక్షతన డప్పుల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జన్ను దినేష్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా అలుపెరుగని ఉద్యమాలు నిర్మించిన మందకష్ణ మాదిగ పోరాటం గొప్పదన్నారు. ఈ నెల 20న హనుమకొండలో వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల సాంస్కతిక కార్యక్రమానికి, ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించే వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శనకు దళిత సంఘాల నాయకులు. మేధావులు, కవులు, కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, నాయకులు రేణికుంట్ల సదయ్య మస్కే సదయ్య అరికిల్ల దేవయ్య మామిడి బాస్కర్, బొమ్మకంటి రవీందర్, మామిడి తిరుపతి బొమ్మకంటి సాంబయ్య, పెంబర్తి భరత్ చంద్ర, గజ్జి సదయ్య రంగుబాబు మోహన్ జగన్ వెంకటేష్. సదన్న రత్నాకర్, కుమారస్వామి సుధాకర్, రమేష్, వంశీ మోహన్, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. నారాయణ అన్నారు. గణతంత్రం దినోత్సవం పురస్కరించుకొని ములుగు, ఎటునాగారం, భూపాలపల్లి, నర్సంపేట్, డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్, ఉద్యోగులు సీఈ ఆధ్వర్యంలో హసన్‌పర్తి కిట్స్ కళాశాల మైదానంలో క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఆటల పోటీలకు సుమారు 65 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారు. వృత్తిరీత్యా ఎప్పుడు బిజీగా ఉండే ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ ఆటల పోటీల్లో బసవప్రసాద్, డిఈ లు గోకారపు శరత్‌బాబు, ఆర్.రవికుమార్, యశ్వంత్, గిరిధర్, రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్స్ భాస్కర్, ప్రణీత్, డివో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రూపొందించడం పోస్టర్‌ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా నాయకులు ఎర్రోళ్ల వంశీ మాట్లాడుతూ పీజీ విద్యార్థి అయిన తను వరంగల్ జిల్లా ఎంపీ కవిత, ఎమ్మెల్యే శ్రీహరి ఆశీస్సులతో జిల్లా ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకుడిగా ఎ దిగానన్నారు. ఈ కార్యక్రమంలో కడియం కావ్య యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్ ఇస్లావత్ ఆలోజీ, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తరుణ్, సుధీర్, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు యట వంశీ, యట ప్రశాంత్, విజయ్, అనిల్, అశోక్ ఎన్.ఎస్.యుఐ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ విద్యా సంస్థలలో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ విద్యాసంస్థల్లో దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ శాఖ అధికారి దాసరి మురళీధర్ రెడ్డి తెలిపారు. మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో గల (04) మైనారిటీల గురుకుల (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల, కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను 5 నుండి 8వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో ప్రవేశంపొందుటకు అర్హతగల విద్యార్థులు వెబ్‌సైట్ http://tmreis.telangana.gov.in లో ఈ నెల18 నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక కోసం 5వ తరగతికి మైనారిటీలకు - ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్, నాన్-మైనారిటీల కోసం - లక్కీడిప్, 6,7, 8 తరగతుల ద్వారా (మైనారిటీల బ్యాక్‌లాగ్ ఖాళీలు) ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్ ,ఇంటర్మీడియట్ మొదిటి సంవత్సరం (జనరల్,వొకేషనల్) 10వ తరగతి 2025లో జీపిఏ మెరిట్ ఆధారంగా, మైనారిటీలకు 75 శాతం, నాన్ మైనార్టీలకు 25 శాతంసీట్లు కేటాయించబడినవని తెలిపారు. 5,6,7,8వ ఇంటర్మీడియట్ మొదిటి సంవత్సరంలకు జనవరి18 నుండి ఫిబ్రవరి 28 వరకు అనే అడ్మిషన్ షెడ్యూలు ప్రమాణాలు ఉంటాయి. అర్హతలు విద్యార్థులు పూర్వపు వరంగల్ జిల్లా వాస్తవ్యులయి ఉండవలెను తల్లి తండ్రుల వార్షిక ఆదాయ పరిమితి పట్టణ ప్రాంతములో రూ 2,00,000/- గ్రామీణ ప్రాంతములోరూ: 1,50,000/- లోపు ఉండాలి. వివరములకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, హనుమకొండ జిల్లా ఫోన్ నం. 8074994073 / 9182702133 ని గాని, మైనారిటీల గురుకుల పాఠశాల/కలాశాల ప్రిన్సిపాల్ ను గాని సంప్రదించలన్నారు.

కాజీపేటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ చేసి ప్రజల గుండెల్లో జన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన వారిలో ఆద్యు డు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీ నర్ అర్షనపల్లి విద్యాసాగర్‌రావు కొనియాడారు. శనివారం 29వ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో కాజీపేట బాపూజీ నగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు, బాపూజీ నగర్ టిడిపి 47వ డివిజన్ నాయకులు కలమాల సరస్వతి మహేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమానికి అతిధిగా పార్లమెంట్ కన్వీనర్ ఆర్షనపల్లి విద్యాసాగర్‌రావు హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో స్టేషన్ ఘనపూర్ ఆడహక్ సభ్యులు పుట్ట రజినీకాంత్, హనుమకొండ సాంబయ్య, నరేష్ నాయక్, మేకల రమేష్, కొట్టే దామోదర్, సతీష్, ప్రభాకర్, యాకూబ్,ఏలీయా, మేహారాజు బేగం, బాబు రావు, అజయ్ బాబు, భద్రయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పోస్టర్ ఆవిష్కరణలో మండల కార్యదర్శి సాంబయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) నాలుగవ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుండి 28 వరకు జరుగుతున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహాసభల పోస్టర్ కాజీపేటలో శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ,ప్రజా ఉద్యమాల రథసారథి సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు ప్రజలను సంసిద్ధం చేసేందుకు ఈ మహాసభలలో సమగ్రంగా చర్చించి రాష్ట్ర సమగ్రఅభివద్ధి కోసం ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు చట్టాలను మార్చి యాజమాన్యాలకు ఉపయోగపడేలా నాలుగు కోడులుగా తయారు చేసిందని, కార్మిక హక్కులను పూర్తిగా హరించి వేసిందని, రైతు చట్టాలను మార్చేందుకు ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటించిన రైతు ఉద్యమానికి తలొగ్గిన ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించి నేడు మళ్లీ అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. రైతు ఉద్యమ నేత దల్లేవాల్ గత 50రోజులకు పైగా నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతుపండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గద్దె ఎక్కగానే నిరుద్యోగ సమస్యను మరిచిపోయి తన మతోన్మాద ఎజెండాతో యువతను మతోన్మాదులుగా మారుస్తుందని, విద్యార్థులకు శాస్త్రీయమైన విద్య అందించకుండా విద్యా కాషాయీకరణ పేరుతో మూఢనమ్మకాల వైపు విద్యార్థులను మళ్లించే విధంగా ప్రయత్నం చేస్తుందని, అన్నారు. మహిళలకు హక్కులు అమలు చేయకుండా మహిళలకు రక్షణ లేకుండా చేస్తుందని, వారిపై దాడులు అత్యాచారాలు ఎన్నో పెరిగిపోయాయని, మెజార్టీ మైనార్టీ వర్గాల మధ్య గొడవలు సృష్టించి విభజించు పాలించు అనే విధానాన్ని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజలందరూ గమనించాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని, అర్హులైనటువంటి ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్, భూమి లేనటువంటి ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, కుల మతాలకతీతంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు ఈ మహాసభల్లో చర్చించి సమసమాజ స్థాపనకు బాటలు వేయనున్నట్లు వెల్లడించారు. మహాసభ మొదటి రోజు 25వ తేదీన భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ మహాసభకు కాజీపేట మండలంలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, తొట్టె మల్లేశం, సంటి రవి, బి ఇందిరా, అనిత, యాదగిరి, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటాం

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ

నవతెలంగాణ-ఐనవోలు



ఎస్సీ వర్గీకరణకు మద్దతి ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఈ నెల 20 వ తేదీన హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ,ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల నారాయణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అశోక్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన తెలంగాణ తల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గద్దల సుకుమార్ మాదిగ , బొక్కల నారాయణ మాదిగలు మాట్లాడుతూ ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని ,కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివద్ధి చెందుతారని అన్నారు.అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థపరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులె వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు.కానీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ , పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వనికి నిదర్శనమని అన్నారు.సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని ,వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలిపోవద్దని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి , అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తున్న డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్,విమలక్క,తెలంగాణ విఠల్ ,ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్లగొండ గద్దర్, మొదలగు నాయకులను మాదిగ జాతిగుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ అలాగే గౌరవ అతిథులుగా ఎస్టీ, బీసీ, ఓసి, మైనార్టీ,ఎస్సీ కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేటలో రాబోయే ఎన్నికల్లో వర్గీకరణ వ్యతిరేక శక్తులను ఓడించి మాదిగ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పరిగెల ఏలియా మాదిగ, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు ఇస్రం బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బరిగల ఆరోగ్యం మాదిగ, ఉడుత గూడెం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరుపట్ల దేవదాస్ మాదిగ, ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు బర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ కక్కిరాలపల్లి గ్రామ అధ్యక్షులు ఆరూరి అశోక్ మాదిగ,

అరుణ్ కుమార్ జిల్లా నాయకులు, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కన్జర్ల స్వామి మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు బారిగల చింత, మిద్దెపాక పోచయ్య మాదిగ, బరిగల కుమార్ మాదిగ, బరిగల చింటూ మాదిగ, ఇల్లందల రాజేష్ మాదిగ, మలుగూరు రాకేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
ఆదివారం జనవరి 19, 2025
www.navatelangana.com

వరంగల్

ఎఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేడు(ఆదివారం) జరుగుతున్న అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం ఖిలా వరంగల్ పడమర కోటలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్‌ను బాలరాజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల అమలు కోసం, కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధాన బిల్లును వ్యతిరేకిస్తూ తీసుకోబోయే భవిష్యత్తు కార్యాచరణ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు, తదితర అంశాలపై ఈ జనరల్ కౌన్సిల్ లో చర్చ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఇనుముల కృష్ణ, గద్దల ఏలియా, అశోక్, దశరథం, రాముడు, కోటి, నర్సయ్య,, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన టిడిపి వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాశికంటి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పాషికంటి రమేష్ తోపాటు టిడిపి నాయకులు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పాశికంటి రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించడంతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి రాజకీయ అవకాశాలు లభించాయన్నారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, కాలనీవాసులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వడ్లాల నరేందర్, బీసీ సెల్ సీనియర్ నాయకుడు ముంద్రాతి శరత్‌బాబు, సీనియర్ నాయకుడు లాసాని నరసింగరావు, స్థానిక నాయకులు కొత్తపల్లి యాదగిరి, అడుప మహేష్, బొల్లం నరేష్, కత్రు రాజేందర్, ఎల్లంశెట్టి వీరస్వామి, తండ శ్రీనివాస్, బొల్లం భాగ్య, మామిండ్ల ఎల్లస్వామి, కలకోట వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కృషి ఫలితమే బ్రిజేష్ ఆదేశాలు

17వ డివిజన్ అధ్యక్షుడు దామోదర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీడుపడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృష్ణా జలాల కేటాయింపు విషయంలో గళమెత్తాడని బిఆర్ఎస్ పార్టీ 17వ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్ అన్నారు. కృష్ణా జలాల కేటాయింపులు 1956 అంతరాష్ట్ర జల వివాదాల చట్టం సెక్షన్- 3 ప్రకారమే వాదనలు వింటామని శనివారం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేయడంపై దామోదర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ కృషి ఫలితంగానే బ్రిజేష్ ఆదేశాలు జారీ చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ కోసమేనని, రాష్ట్ర ప్రయోజనాలే పార్టీకి ముఖ్యమన్నారు. ఇది తెలంగాణ ప్రజల గెలుపన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి

నవతెలంగాణ-సంగెం

తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ కూడలిలో తెలుగుదేశం పార్టీ టిడిపి నాయకులు మచ్చ లక్ష్మణ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆమహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, బాబురావు తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-చెన్నారావుపేట

జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల ఆవరణలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం వల్ల గాయాలు నివారించవచ్చని సూచించారు. వేగవంతమైన డ్రైవింగ్, స్పీడ్‌గా తొందరగా వెళ్లడం ప్రమాదకరమైందన్నారు. సెల్ ఫోన్‌లో సంభాషిస్తూ డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు భద్రత పెంచేందుకు ప్రజలు జాగ్రత్త తీసుకోవాలన్నారు. విద్యార్థులు, పిల్లలు, టీనేజర్లు సహా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి గమ్యస్థలాన్ని క్షేమంగా చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ఓఎస్‌డీ చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ హమీద్‌పాషా, వివిధ విభాగాల అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్ వెంగల్‌రావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్గీయ ఎన్టీఆర్‌కు నివాళి..

నవతెలంగాణ-వర్ధన్నపేట

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఇల్లందలో గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ చాడ మరియా సురేఖ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట మండల టీడీపీ, అడహక్ కమిటీ సభ్యులు మునుకుంట్ల దేవేందర్, వర్ధన్నపేట మండల అడ్‌హక్ కమిటీ సభ్యులు చెనిగల రాజు, కమిండ్ల సమ్మయ్య, పల్లెపాటి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని పల్లార్‌గూడ గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకుడు రేషన్ షాప్ డీలర్ కక్కెర్ల సమ్మయ్య ఇటీవల మృతి చెందగా ఆగ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు రూ.10వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు గౌడ సంఘానికి ఎంతో కృషి చేశారని ఈసందర్భంగా గౌడ సంఘం నాయకులు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కక్కెర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు బొమ్మ దామోదర్, మాజీ అధ్యక్షులు బొమ్మ కొటేషం, కార్యదర్శి జూలూరి అశోక్, డైరెక్టర్లు చీకటి కృష్ణ, బొల్లికొండ శివ, కక్కెర్ల సదానందం, బొమ్మ సాంబయ్య తదితరులు ఉన్నారు.

కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భవన నిర్మాణం కోసం పండిత్ భాను ప్రసాద్ శాస్త్రి వేదమంత్రాలు నడుమ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, రూప్ సింగ్, మల్లెల రణధీర్, వెల్దండ వేణు, రాజం సారంగం కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గాంధీనగర్ లో కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి పాల్గొని మాట్లాడారు. రెండు మండలాల్లో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడుతున్నాయని, కార్యకర్తలు ప్రతి ఒక్కరిని కలుపుకొని సర్పంచ్‌లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూనాయక్, వీరన్న రమేష్, సమ్మయ్య, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ అఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు నరసయ్య మృతి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో ప్రముఖ వ్యాపారి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు రేగురి నరసయ్య శుక్రవారం రాత్రి రోడ్డు దాటుతూ ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టగా మీతి చెందాడు. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఛాంబర్ అఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు రేగూరి నర్సయ్య(74) తన ఇంటివద్ద రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీ కొట్టగా తీవ్రంగా గాయాలవడంతో పట్టణం లోని ప్రవేటు ఆసుపత్రికి తీసుకోని వెళ్లారు. మెరుగైన చికత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రి తరలించి వైద్యం చేస్తుండగా నర్సయ్య మృతి చెందాడు. అందరితో కలివిడిగా తిరిగే వ్యక్తి, అందరి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారంలో ముందు నడిచే వ్యక్తి అకాల మీత్యువాత పడటం వ్యాపార వర్గాలను కలచివేసింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధార్, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం, కిరాణా వర్తక సంఘం, పలువురు నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

కలల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

పజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నక్క సైదులు

నవతెలంగాణ-మహబూబాబాద్



కలల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నక్క సైదులు కళాకారులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ళ జగన్నాథం భవన్‌లో శనివారం ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు అలువాల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహా సభలకు జిల్లాలో ఉన్నటువంటి ప్రజానాట్యమండలి కళాకారులు, అభ్యుదయ వాదులు అందరు పాల్గొనాలని కోరారు. ప్రజానాట్యమండలి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని గుర్తు చేశారు. కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం, నిత్యం ప్రజలను చైతన్య పరచడం కోసం పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెరుగుతున్న ధరలు, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. ప్రజానాట్యమండలి కళ అనేది నిత్యం ప్రజలను చైతన్యవంతులుగా చేయడం కోసం ప్రజానాట్యమండలి కృషి చేస్తుందన్నారు. ఈసమావేశంలో ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు సంగు నాగేంద్ర, పవన్‌కుమార్, జంగం ఉప్పలయ్య, జహీర్‌ఖాన్, మన్యం మల్లేష్, నరేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలే ప్రజల ఊపిరి

జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

నవతెలంగాణ-కురవి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగే డీఎస్సీ- 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సుకు సంబంధించిన కర పత్రాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోదుగులగూడెం లో శనివారం మండల అధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మోదుగుల గూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి, తోట శ్రీరాములు, సలీం, దీపిక, రమేష్, విష్ణు, ఇందిర, భాగ్యలక్ష్మి, లక్ష్మ, దార్ల సునీల్, శ్రీనివాస్, కావ్య, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

10న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు బర్రె బాలకృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు ఇస్తున్న రూ.3000 పెన్షన్‌ను రూ.ఐదువేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు వర్రే బాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సీహెచ్. నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం రూ.3వేల పెన్షన్ మాత్రమే ఇస్తుందని, కేంద్ర ప్రభుత్వం రూ.5వేలుగా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాడం గౌరమ్మ సారయ్య సరిత, యాకయ్య, నాగరాజు వెంకన్న కళమ్మ మణెమ్మ పద్మ, వీరభద్రం ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గుండెంగ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ సభ్యులు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని గూడూర్ సీఐ బాబురావు, ఎస్సై గిరీధర్ రెడ్డిలు శనివారం ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం గ్రామంలోనే అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందిక కళ్యాణ్ రామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈకార్యక్రమంలో భాగంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు పదిహేను మంది రక్తదాన చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిక సుమన్, నెక్కొండా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందిక సుమలత, మాజీ వైస్ ఎంపీపీ బోడ కిషన్, కందికచిన్న ఐలయ్య,పెద్దఐలయ్య, కొమురయ్య, రమేష్, కుమారస్వామి, లక్ష్మయ్య, యాకయ్య క్రిష్ణ, రాజు, అశోక్, శంకర్, రాకుమార్, విజయ్, దామోదర్, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కందిక హరీష్, ప్రధాన కార్యదర్శి కందిక అనిల్, లక్ష్మణ్, సుధాకర్, అజయ్, అనిల్, నవీన్, కిరణ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు,

అవగాహన సదస్సు కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగే డీఎస్సీ- 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని టీపీటీఎఫ్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పొనుగోడులో ఆవిష్కరించారు. ఈకార్యక్రంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్‌కిరణ్, ఊకె శ్రీనివాస్ మేడ జగ్గయ్యలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెం ప్రాంతానికి చెందిన బొబ్బిలి నర్సమ్మ అనారోగ్యానికి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.రహీం పాషా, పట్టణ అధ్యక్షులు చీదురు వెంకన్న, సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్‌సింగ్, మండల ఉపాధ్యక్షులు వేణుమాధవ్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల రమేష్, మండల నాయకులు దోమ సారయ్య, బానోతు రాంచ, నీలం సతీష్, షరీఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామంలో అనారోగ్యంతో వల్లందాసు కొమురమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను వడ్లకొండ గ్రామ సీనియర్ నాయకుడు అత్తి కుమారస్వామి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50 కేజీ ల బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ హైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ జుట్టుకొండ రమేష్, బొంపల్లి స్వామిరావు, మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కట్ట శ్రీనివాస్, వడ్లకొండ యూత్ అధ్యక్షుడు బైరి రాజేష్, కన్నె రవీందర్, దాడి రాజయ్య, బ్రహ్మచారి, వల్లందాస్ రంగయ్య నరకుడు కుమార్, జన్ను దూడయ్య, నరకుడు కుమార్, రాజకుమార్, కరుణాకర్, గడ్డం మహేష్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పాకాల, కొత్తగూడ పీడీఎస్‌యూ మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోతు దేవేందర్ మాట్లాడుతూ తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని లేనిఎడల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన రాస్తారోకో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నవీన్, ప్రవీణ్, హేమంత్, సంతోష్, ప్రకాష్, సిద్ధు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తాం

నవతెలంగాణ-తొర్రూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శనివారం ఎన్‌టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ అభిమాని, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి, తెలుగుజాతి గర్వించే విధంగా కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. త్వరలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్‌టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్‌టీఆర్ అభిమానులు పేర్ల జంపన్న, ఎన్నమనేని శ్రీనివాసరావు, గుగులోతు శంకర్, కర్నే నాగరాజు, ధరావత్ జైసింగ్, డి.కుమారస్వామి, భోగ భాస్కర్, శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, కొయ్యాడ సాంబశివ, పులేందర్, ప్రదీప్‌రెడ్డి, తూర్పాటి రవి, అలిసేరి రవిబాబు, సముద్రాల సోమన్న, మంగళపల్లి ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- **టీడీపీ మండల అధ్యక్షుడు బైన భిక్షపతి**

నవతెలంగాణ-పెద్దవంగర:



తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాల్సిందేనని టీడీపీ మండల అధ్యక్షుడు బైన భిక్షపతి, మాజీ ఎంపీపీ శంకర్‌రావులు అన్నారు. ఎన్‌టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని అవుతాపురం గ్రామంలో శనివారం ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమానికి పరితపించిన గొప్ప నాయకుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని నినదించిన ఎన్‌టీఆర్ కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బోదెపల్లి లింగయ్య, గద్దల కొమురయ్య, గద్దల యాకసోములు, పెద్ది అనిల్, గద్దల యాకయ్య, గద్దల వెంకన్న, బైన వినోద తదితరులు పాల్గొన్నారు.

శైలజకు డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రానికి చెందిన దాసరి శైలజకు జేఎన్‌టీయూహెచ్ హైదరాబాద్ నుండి ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆప్టిమైజ్డ్ ట్రస్ట్ బెస్ట్ ఫ్రీక్వెన్సీ అలకేషన్ ప్రోటోకాల్ ఫర్ పాత్ ఆప్టిమైజేషన్ ఇన్ వేకప్ రేడియో అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. కాగా మండల కేంద్రానికి చెందిన దాసరి రాజయ్య-దాసరి వెంకటలక్ష్మి దంపతులకు జన్మించిన శైలజ ప్రస్తుతం వరంగల్ లోని కాకతీయ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. శైలజకు డాక్టరేట్ పట్టా రావడం పట్ల పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే నూతన ఉపాధ్యాయుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు యాకయ్యలు కోరినట్లు తెలిపారు. డీఎస్సీ-2024 ఉపాధ్యాయ అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఎమ్మార్సీ కార్యాలయంలోని విశ్రాంతి సమయంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరామ్ ప్రవీణ్‌కుమార్, సంపత్‌రెడ్డి, మధుసూదన్, కరుణాకర్, ప్రవీణ్, శ్రీనివాస్, ఉమారాణి, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రానికి చెందిన వడ్ల రమేష్ భార్య అయిన అరుణ మృతి చెందగా ఆ కుటుంబాన్ని సందర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు దాదా పులి రామచంద్రు తెలిపారు. ఆదివారం మృతి చెందిన కుటుంబాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు మనోధైర్యం నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, పోతుగంటి శ్రీను తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో 20న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ సాంస్కృతిక ప్రదర్శనలను జయప్రదం చేయాలని పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ మాసాని గోపాల్, జిల్లా ధర్మయ్యలు మాట్లాడుతూ ఈ 20న జరగబోయే సాంస్కృతిక ప్రదర్శనను కనివిని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని, గ్రామానికి 20 డప్పులకు తగ్గకుండా రావాలని కోరారు. ఈసమావేశంలో కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, జంగిలి బాబు, దబ్బుట నర్సయ్య, యూత్ నాయకులు బొట్ల మధు, బొట్ల భాస్కర్, నరుకుడు రవి, వల్లందాస్ వెంకన్న, మాసాని వెంకట్, మాసాని పురుషోత్తం, మాసాని శ్రీనివాస్, డెక్క అశోక్, గడ్డం కృష్ణ, ప్రవీణ్, కనకరాజు, చిన్న పెల్లి శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం:



గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏజెన్సీ గౌడ కుల పరిరక్షణ కమిటీ నాయకులు ఉమ్మగాని సత్యం, మండా రాజన్నలు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడులను భారత రాజ్యాంగం ఎస్టీలుగా గుర్తించినప్పటికీ ప్రభుత్వం, అధికారులు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ఆరోపించారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో గౌడుల జీవనాధారమైన కల్లు గీత వృత్తిని సైతం చేసుకోకుండా వారు జీవించే హక్కులకు భంగం కలిగిస్తూ సహకార సంఘాలను, సొసైటీలను రద్దు చేశారన్నారు. వీటితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సైతం ఏజెన్సీ గౌడ్‌లకు, వారి కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఏజెన్సీ గౌడు కుల పరిరక్షణ కమిటీ నిర్వహిస్తున్న సదస్సులు, సమావేశాల్లో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్యలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కావున గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

సవార్ లచ్చమ్మ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

చైర్‌పర్సన్, కమిషనర్‌లకు దళితుల వినతి

నవతెలంగాణ-మరిపెడ



దళితుల (మాదిగ)ల కుల దైవం సవార్ లచ్చమ్మ పండగ జనవరి 19న ఆదివారం మరిపెడలో జరుగుతున్న సందర్భంగా ఆ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్ కార్యాలయం నుండి సౌకర్యాలు కల్పించాలని దళితులు మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర, మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డిలను కోరారు. ఈసందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం మున్సిపల్ పాలక పక్షం అధికారులు, సవార్ లచ్చమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పండుగకు కావలసిన ఏర్పాట్ల వస్తువులను అందించాలని దళితులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, హెల్త్ ఇన్స్‌పెక్టర్ వీరన్న, మున్సిపల్ కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, పానుగోత్ సుజాత వెంకన్న, రేఖ లలిత వెంకటేశ్వర్లు, బోడ పద్మ, గంధసిరి ఉపేంద్ర , జాటోతు కౌసల్య గణేష్, ఊరుగొండ శ్రీనివాస్, బానోతు కిషన్‌నాయక్, ఎడెల్లి పరశురాములు, బి.హతీరామ్‌నాయక్, బి.శ్రీనివాస్‌నాయక్, బయ్య భిక్షం, కౌన్సిలర్లు ఉప్పల నాగేశ్వరరావు, ఎస్‌కే.మక్సూద్, వార్డ్ ఆఫీసర్లు, గ్రామ దళితులు ఇద్దయ్య, సైదులు, ఎల్లయ్య, రామస్వామి, వెంకన్న తదితరులు ఉన్నారు.

సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించండి

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా పథకానికి సంబంధించి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని సర్వే నగర్ లో రైతు భరోసా సర్వే పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఫ్యాక్టరీలు, కాలువలు, రియల్ ఎస్టేట్ భూములు, సాగకు యోగ్యంగా లేని భూములను గుర్తించి తొలగించాలన్నారు. మండలంలో 17 వేల ఎకరాల భూమి ఉందన్నారు. వ్యవసాయాధికారులు రైతు భరోసా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఈనెల 20 లోగా సర్వే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి బానోతు భాస్కర్, ఏఈఓలు దీపిక, భరత్ చంద్ర, మున్సిపాలిటీ సిబ్బంది వెంకన్న, మహేందర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి, ఇనుగుర్తిటౌన్ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీలను శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సభ అధ్యక్షులు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్, మామిడి శోభన్‌లు తెలిపారు. ఇనుగుర్తి టౌన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా కొణతం నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకన్న, కోశాధికారిగా కావటి రవి, ఉపాధ్యక్షులుగా పింగిలి వీరన్న, కొనతం వెంకన్న, సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్ చందర్, కందాల రంగన్న గౌరవ సలహాదారులు జడల నాగేశ్వరరావు, అయ్యగారిపల్లి గ్రామ అధ్యక్షుడిగా మలిశెట్టి రవి, ప్రధాన కార్యదర్శిగా చీకటి స్టాలిన్, కోశాధికారిగా మలిశెట్టి శోభన్, ఉపాధ్యక్షులుగా బోళ్ళ కృష్ణ, మెట్టు రాజు, గౌరవ సలహాదారులుగా మామిడి శోభన్, మద్దికుంట్ల వెంకన్న మలిశెట్టి శ్యామ్, మామిడి జనార్ధన్, యూత్ అధ్యక్షులుగా మద్దికుంట్ల శ్రీకాంత్, పిండం శంకర్, బండి ప్రవీణ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపి, ప్రధాన సలహాదారుడు తుంపిల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కమటం శ్రీనివాస్, రావుల మురళి, జడల నాగేశ్వరరావు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులలో తప్పనిసరిగా భద్రత పాటించాలి

సీఐ రవి కుమార్

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని బ్యాంకు మేనేజర్‌లు తమ బ్యాంకులలో తప్పనిసరిగా భద్రత పాటించాలని సీఐ రవి కుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని బ్యాంకు మేనేజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుతో పాటు పరిసర ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బ్యాంకు ఆరు బయట సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఈసమావేశంలో ఎస్సై తిరుపతి, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి యువకులు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

బతుకుదెరువుకు పట్టణానికి పోయి ఓ పైసా పోగు చేసుకుని కుటుంబాన్ని, తమ పిల్లల భవిష్యత్తును ఒక మార్గంలో ముందుకు నడిపించి కన్న తల్లిదండ్రుల పేరును నిలబెట్టడానికి హైదరాబాద్‌కు వెళ్లిన యువకులు విద్యుదాఘాతంతో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌లోని హబ్సీగూడ సైంటిస్ట్‌కాలనీ శుభ నందిని చిట్ ఫండ్ బోర్డు తీస్తుండగా మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఐలయ్య బావి తండాకు చెందిన జాటోతు బాలు (37) మృతి చెందాడు. ఈయనకు భార్య శాంతతో పాటు కూతురు సౌమ్య (9) కుమారుడు ప్రణీత్(4)లు ఉన్నారు. ఇదే సంఘటనలో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం దేవినిగుట్ట తండాకు చెందిన బాలు బావమరిది గుగులోతు మల్లేష్ (27) కూడా మృతి చెందాడు. మల్లేష్‌కు భార్య చంద్రకళ కుమారుడు అనిల్ (5) కూతురు పల్లవి (3)లు ఉన్నారు.